
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 21, జూన్ 2025 16 పేజీలు



## విచారణలో ఉన్న సివిల్ కేసులలో జోక్యం చేసుకోకూడదు

నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2వ పేజీలో..



# అన్నదాత చూపు.. ఆకాశం వైపు

## వర్షాలు లేక ఎండిపోతున్న పత్తి మొక్కలు



గత 20 రోజుల నుండి వర్షాలు లేక పంట చేన్లు ఎండిపోతున్నాయని రైతులకు తీరని నష్టం ఆదిలోనే ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృగశిర కార్తెలో వర్షాలు పడతాయనే నమ్మకంతో పత్తి మొక్కజొన్న, కంది వేస్తే వర్షం కురువకపోవడంతో రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.ఆలేరు మండలంలో ఇప్పటివరకు 3700 ఎకరాలలో హెక్టార్లలో, కంది 100 ఎకరాలలో ఇప్పటివరకు పంటలు వేశారు. పత్తి

2 లో..

ఆలేరు, ప్రభాతవార్త : గత 20 రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతుల పత్తి, మొక్కజొన్న వేశారు. 20 రోజుల నుండి వర్షాలు లేక బావులలో నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృగశిర కార్తె రోజు కురిసిన వర్షం దుక్కులు నానాయని రైతులు తొందరపడి వేల రూపాయలు వెచ్చించి పత్తి, మొక్కజొన్న వేశారు.



2 లో..

# ముఖ గుర్తింపు హాజరుకు.. కసరత్తు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

- రోజు రెండుసార్లు హాజరు నమోదు
- జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు
- వివరాల సేకరణలో అధికారులు
- నిధుల కొరతతో ఏర్పాటు చేయని బయోమెట్రిక్ పరికరాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండల పరిషత్‌లు, మూడు జిల్లా పరిషత్‌లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) విధి నిర్వహణలో సమయపాలన పాటించాల్సిన అవసరం ప్రతి ఉద్యోగికి ఉంటుంది. నెలవారీగా వేతనాలను తీసుకుంటున్నప్పుడు సకాలంలో విధులకు హాజరు కావాలి. ప్రజలకు అందుబాటులో ఉండే వారి సమస్యలను

వివరాలు 8 లో..

## ఆగుతూ.. సాగుతూ..

- గుట్ట పుణ్యక్షేత్రంలో అసంపూర్తిగానే ఆగిన అభివృద్ధి
- సిఎం ఆదేశించినా కదలని అభివృద్ధి పనులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఉత్సవ విగ్రహాలుగా మారిన రూ.కోట్లాది అభివృద్ధి పనులు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు



2 లో..

## స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు అలీప్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ

- పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే అలీప్ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## ముఖ గుర్తింపు హాజరుకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకొని పరిష్కరించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుంది. సమయపాలన పాటించకుండా ఆలస్యంగా విధులకు రావడం ప్రజలకు అందుబాటులో ఉండకపోవడము తదితర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము పలు కార్యాలయాలలో, విద్యాసంస్థల్లో బయోమెట్రిక్ విధానము అమలు చేస్తుంది. రోజుకు రెండుసార్లు బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రభుత్వము మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తుంది. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 16 నుంచి మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు కార్యక్రమాన్ని అమలు చేయాల్సి ఉండగా యంత్ర పరికరాలను కొనుగోలు చేసేందుకు నిధులు లేక ఎంపీడీవోలు చేతులెత్తేశారు. ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని అంటున్నారు. ఒక్కొక్క యంత్రం కొనుగోలుకు సుమారు 20 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. జనరల్ ఫండ్ నుండి యంత్ర పరికరాలను కొనుగోలు చేయాలని ప్రభుత్వము సూచించడంతో నిధుల కొరత ఉందని మండల పరిషత్ అధికారులు అంటున్నారు. దీంతో కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను ఏర్పాటు చేయడంలో ఆలస్యమవుతుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి ప్రభుత్వము శ్రీకారం చుట్టింది. కొందరు ఉద్యోగులు సకాలంలో విధులకు రావడంలేదని ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్తుల సీఈఓ లకు లేఖలు రాశారు. వెంటనే బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ ఈనెల 16 నుంచి అమలు చేయాలని సూచించగా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా పరిషత్ సీఈఓ లు తమ వద్ద ఉన్న సాధారణ నిధులతో పరికరాలను కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలని కసరత్తు చేస్తున్నారు. మండల పరిషత్ అధికారులు మాత్రం సాధారణ నిధులు లేవని అంటున్నారు. ఎలాగైనా సరే ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అధికారులు హడావుడి చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉన్నాయి. మూడు జిల్లా పరిషత్తులు ఉన్నాయి. వీటిల్లో ఎంతో మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరూ సమయపాలన పాటించే విధంగా అధికారులు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించారు. గతంలో వేలిముద్రల హాజరు విధానము సక్రమంగా అమలు కాలేదు. పరికరాల మరమ్మతులతో కొంతకాలం తర్వాత వాటిని వినియోగించడం లేదు. ఈ క్రమంలోనే ముఖ గుర్తింపు హాజ యంత్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఉద్యోగుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు అనే విషయమై లెక్కలు వేస్తున్నారు. ముఖ గుర్తింపు హాజరు యంత్రానికి జీపీఎస్ ను అనుసంధానం చేస్తారు. హాజరు నమోదుకు సంబంధించి వివరాలను రాష్ట్ర కార్యాలయానికి ప్రతిరోజు పంపుతారు. ఉదయం కార్యాలయానికి రాగానే ముఖ గుర్తింపు యంత్రములో హాజరు నమోదు చేసుకోవాలి. తిరిగి కార్యాలయ సమయం అయిపోయిన తర్వాత వెళ్లే ముందు హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయకపోతే ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారు. ఉద్యోగుల ఆధార్ కార్డులలోని వివరాలను సైతం సేకరిస్తున్నారు. ఈ విధానంతో ఉద్యోగులు సమయానికి కార్యాలయాలకు హాజరు కాక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయి. ఈ పథకాల అమల్లో క్షేత్రస్థాయిలో మండల పరిషత్, జిల్లా పరిషత్ అధికారులు ప్రధాన భూమిక వహిస్తున్నారు. పథకాలన్నీ ప్రజలకు చేరువ కావాలంటే ఉద్యోగులు సమయపాలన పాటించక తప్పదు. మండల పరిషత్ కార్యాలయాలకు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు ఉద్యోగుల కోసము కొన్ని సందర్భాల్లో గంటలు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వము ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను ఏర్పాటు చేయనుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్తు కార్యాలయాల పరిధిలో పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, ఉపాధి హామీ, ఎంపీడీవోలు, ఎంపీఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపరిండెంట్లు, సీనియర్, జూనియర్, రికార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు, వాచ్మెన్లు ఉంటారు. వీరందరూ సమయపాలన పాటించేందుకుగాను ఈ విధానము తోడ్పడుతుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో అధికారులు ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాటు చేసేందుకు సన్న హాలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా మండల పరిషత్ కార్యాలయాలకు జనరల్ ఫండ్ నిధులు మంజూరు కావడం లేదు. దీంతో హాలో పనుల నిర్వహణ అధికారులకు ఇబ్బందిగా మారింది. కొన్ని సందర్భాల్లో స్వంత ఖర్చులతో అధికారులు కార్యాలయానికి సంబంధించి పనులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. స్టేషనరీ కొనుగోలు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు అధికారులు అంటున్నారు. కార్యాలయానికి వార్తాపత్రికలను కూడా తెప్పించలేని పరిస్థితి నెలకొంది అంటున్నారు. సాధారణ నిధులు ఆశించిన స్థాయిలో కేటాయించకపోవడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. బడ్జెట్ లేని కారణంగా ప్రభుత్వం కూడా సాధారణ నిధులు కేటాయింపులో కోత విధించింది. ఈ నేపథ్యంలోనే మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ముఖ గుర్తింపు హాజరు యంత్రాలను ఏర్పాటు చేయడంలో చేతులెత్తేసి ప్రభుత్వమే ఏర్పాటు చేయాలంటున్నారు.

# అన్నదాత చూపు.. ఆకాశం వైపు

(మొదటి పేజీ తరువాయి..)

పంటకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని మూలంగా పత్తి గింజల బస్తా ఒక్కంటికి 900 నుండి 1250 రూపాయలు హెచ్చించి పత్తి కొనుగోలు చేసినట్లు, పత్తి పంటలకు నీరు అందని పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిపత్తి, మొక్కజొన్న, కంది పంటకే నీరందక వేలాది ఎకరాలలో వేసిన పంట ఎండిపోతుంద ని ఆలేరు మండలం బహదూర్ పేట,ఆలేరు, శారజీపేట,కొలనుపాక,తదితర గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటకు కలుపు తీసి గుంటుక కొట్టినట్లు తెలిపారు. ఒక వర్షం పడితే పత్తి, ఏపుగా పెరిగే పరిస్థితి ఉందన్నారు. వర్షాలు లేక ఎండిపోతుందని, పత్తి పంట ఆకులు ఎర్రబారి రాలిపోయి పరిస్థితి నెలకొందని రైతులు వివరించారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా పడకుంటే పత్తి, పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టు బడి మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిట్ట పంటలే పరిస్థితి ఈ విధంగా ఉంటే వరి పంటలు ఏ విధంగా ఉంటాయో అని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.దీంతో వర్షాల కోసం ఆకాశం వైపు దిగాలిగా చూడడం తప్ప చేసే పరిస్థితి ఏమి లేదని రైతులు అంటున్నారు. వర్షాలు లేక వ్యవసాయ పనులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండవలసిన పరిస్థితి నెలకొందని పలువురు మహిళా కూలీలు సైతం విచారం వ్యక్తం చేస్తున్నారు.

## విచారణలో ఉన్న సివిల్ కేసులలో జోక్యం చేసుకోకూడదు

**నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, ప్రతినిధి. ప్రభాతవార్త జూన్ 20



న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న సివిల్ కేసుల్లో పంచాయతీ కార్యదర్శులు జోక్యం చేసుకోకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ఒక వేళ ఎవరైనా పంచాయతీ కార్యదర్శి ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాల్లో, ముఖ్యంగా న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసుల్లో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,కొన్ని సందర్భాల్లో, న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగానే పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద స్థలాల్లో/ఇళ్లలో ఇంటి నంబర్లు కేటాయించడం లేదా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామస్థాయిలో న్యాయపరమైన సంక్లిష్టతలు పెరిగి, వివాదాలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు అనధికారికమైనవిగా, పరిపాలనా హోదాకు అతీతమైనవిగా పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇవి న్యాయ ప్రక్రియలకు భంగం కలిగించడమే కాకుండా, పంచాయతీరాజ్ శాఖకు ,జిల్లా యంత్రాంగాయానికి అనవసరమైన న్యాయ పరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నాయని,అలాగే ప్రజలనుండి విమర్శలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. అందువల్ల పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద ప్రాంతాల్లో/ఇళ్లలో లేదా లిటిగేషన్ ఉన్న సందర్భాల్లో ఇంటి నంబర్లు లేదా ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఇలాంటి అనధికారిక చర్యలను జిల్లా యంత్రాంగం ఇకపై సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంపై ఎం పి డి ఓ లు,ఎం పి ఓ లు పై సూచనల పై పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

## ఆగుతూ.. సాగుతూ..

**భువనగిరి - ప్రభాతవార్త**

తెలంగాణ తిరుపతి ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రం భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా రోజు రోజుకు విరాజిల్లుతుంది. ఆలయ అభివృద్ధికి ఆదాయం గణనీయంగా దేవస్థానానికి వస్తున్నప్పటికీ అర్చకులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం తీరడం లేదు. స్వాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం దర్శనానికి వచ్చిన సందర్భంగా మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం రూ.కోట్ల అభివృద్ధికి నిధుల వర్షం కురిపించినా అధికారుల అలసత్వంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.కోట్లతో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి నుంచి అర్ధాంతరంగా ఆగిపోయిన సంఘటనలు లేకపోలేదు. పాలకులు, కార్యనిర్వాహణ అధికారులు మారినప్పుడల్లా గుట్ట పుణ్యక్షేత్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న విన్నపాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయే తప్పా ఆశించిన పురోగతి కన్పించడం లేదు. వీటికి తోడు అర్చకులు, వర్తక వ్యాపారులు, దేవాలయ ఉద్యోగులు సైతం పుణ్యక్షేత్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పాలకపక్షం నేతలకు వివరించినా సంఘటనలు సైతం లేకపోలేదు. నేరుగా భక్తులు తమ బాధలను చెప్పుకుంటూ వస్తూనే ఉన్నారు. కొండ కింద బస చేసే దేవస్థాన గదులు సరైన నిర్వాహణ లేకపోవడంతో భక్తులకు ఆర్థిక భారమైనప్పటికీ ప్రైవేటు లాడ్జీలను ఆశ్రయిస్తున్నారు. గోశాల నిర్వాహణకు దాతల నుంచి అవసరమయ్యే విరాళాలను సేకరించే విషయంలో కొంత విఫలమైనట్లు కనిపిస్తోంది. కొండపైన ఉన్న దుకాణాలు లేకపోవడం, కొండ కింద ఏర్పాటు చేసిన మడిగలను మూడు సం.రాలు గడిచిపోతున్నా వినియోగంలోకి తీసుకురాకపోతుండటంతో అటు భక్తులు, ఇటు వ్యాపారస్తులు తీవ్ర ఇక్కట్లకు గురౌతున్నారు. సుమారుగా గత 8 సం.రాల నుంచి వర్తక వ్యాపారులు రూ.కోట్లు నష్టపోయారు. కొండపైకి దేవస్థానం ద్వారా నడుస్తున్న ఉచిత బస్సుల విషయంలో భక్తులకు పూర్తి స్థాయిలో సేవలు అందలేకపోతున్నాయి. యాదగిరిగుట్ట డిపో అధికారులు కేవలం నెలకు రూ.కోటికి పైగా ఆదాయం రాబడి చూస్తున్నారే తప్పా భక్తులకు సేవలు అందించడంలో విఫలమౌతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మినీ బస్సులు సరిగ్గా లేవనే సాకుతో పెద్ద బస్సులను కొనసాగిస్తూ ఆర్టీసీ ధనార్జన పైననే దృష్టి పెట్టారని భక్తులు ఆరోపిస్తున్నారు. కొండపైకి చేరుకున్న భక్తులు దర్శనానికి ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొనడంతో అటు వైపు సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయానికి ప్రధాన భూమిక పోషించి, ఆలయ ప్రాశస్త్యాన్ని మహిమను మరింత పెంచే అర్చక స్వాములు పడుతున్న ఇబ్బందులు అన్నీ..ఇన్నీ కావు. అర్చకుల సంఖ్యను పెంచకపోవడం వల్ల వివాయలంలోని ఉపాలయాల వద్ద అర్చకులు ఎవ్వరు ఉండటం లేదు. అదే విధంగా భక్తులకు ఉపాలయాల దర్శనం కలగడం లేదు. కనీసం మరుగుదొడ్ల సౌకర్యాలు లేక అర్చకులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు తెలుస్తుంది. దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ భవనం కొండ కింద నిర్మాణం జరిగినప్పటికీ చిన్న చిన్న కారణాలతో భవన ప్రారంభోత్సవము కాకుండా నిల్చిపోయింది. అన్న దాన ప్రసాద భవనం ముందు శ్రీ స్వామి వారి విగ్రహం ఏర్పాటు జరగాలని, హుండీ ఏర్పాటు, ఉద్యోగులకు అవసరమైన గదులు నిర్మించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని తెలుస్తోంది. దీంతో శ్రీ స్వామి వారి మాల ధారణ భక్తుల సన్నిదాన మందిరంలో అన్న ప్రసాద విక్రయ విషయంలో కూడా భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పట్టించుకోడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. శివాలయం ఎదుట ప్రత్యేక షెడ్లల్లో ప్రసాద కూపన్లు తీసుకుని తిరిగి మరొక్క చోట చోకెన్లు అందజేసి ప్రసాదాలను పొందాల్సిన పరిస్థితి నెలకొనడంతో భక్తులు తీవ్ర సౌకర్యాలకు గురౌతున్నారు. కొండపైన నిద్ర, తల నీలాల సమర్పణ, విష్ణు పుష్కరి స్నానం లాంటి ప్రసిద్ధ మొక్కుల కార్యక్రమాలు కొండకింద ఉండటంతో భక్తులు తీవ్ర నిరుత్సాహానికి లోనౌతున్నట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా పాత ఘాట్ రోడ్డు వెంబడి కేబుల్ బ్రిడ్జి, బస్సు డిపో ఏర్పాటు ఉద్యోగులకు, అర్చకులకు క్వార్టర్ల ఏర్పాటు, వైకుంఠ ద్వారం వద్ద ఉన్న బ్రిడ్జిని తొలగించకపోవడం, టెంపుల్ సిటీలో దాతలచే నిర్మించతలపెట్టిన గదుల నిర్మాణాలు చేపట్టడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుంది. అసంపూర్తి పనుల వల్ల పలువురికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటీవల నూతన ఈఓగా బాధ్యతలు స్వకరించిన వెంకట్రావు సారధ్యంలో నూతనంగా ఏర్పటు చేసిన సలహాల పెట్టెలో వచ్చిన ఫిర్యాదులు, పలువురు ఇచ్చిన సూచనలను వెంటనే స్వకరించి సమస్యలను పరిష్కార దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రాల దర్శించుకుంటున్న భక్తులు, ఆలయ ఉద్యోగులు, అర్చకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోపాలపురంలో గ్రామంలో నీటిపారుదల,పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను సన్నబియ్యం లబ్ధిదారుల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, బ్లాక్ ఐఎన్టియుసి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి లు కేక్‌కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయించి, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దక్కింది అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ,పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ ,పుల్లమ్మ ,పద్మ, రంజాన్, లింగమ్మ, జానమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం



హుజూర్‌నగర్ రూరల్,జూన్20,ప్రభాతవార్త:

యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనమని ఆయుష్ యోగ శిక్షకులు రామాంజిరెడ్డి,యం. రామారావు లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం, యోగ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, నిద్రను మెరుగుపరచడం, ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుందన్నారు. రోజు యోగా చేయడం ద్వారా రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని పెంచడం తో పాటు శ్వాసకోశ, శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ నాయక్, డాక్టర్ యశ్వంత్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఫార్మసిస్ట్ సంతోషి, లలిత ,విజయశ్రీ ,సావిత్రి ,ప్రశాంతి ,స్వరూప మాధవి ,అలివేలు మంగ, వరలక్ష్మీ,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్ రూరల్,జూన్ 20 ,ప్రభాతవార్త :

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ యరగాని గురవయ్య మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, కోలా కృష్ణ ప్రసాద్ , వేముల నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు,మేరిగే కవిత,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,పి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు





హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర భారీ నీటిపారుదల, మం త్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలుపట్టణంలో కాంగ్రెస్ ఘనంగా నిర్వహించింది. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఏరియా ఆస్పత్రిలో పలు వురు రక్తదానం , రోగులకు, బాలింతలకు,సబ్ జైల్‌లో ఖైదీలకు పాలు, పండ్లు అందజేశారు. ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో మంత్రి పేరిట ప్రత్యేక పూజలు చేసి భారీ అన్నదానం నిర్వహించారు. దేశరక్షణ లో సైనికుడిగా పనిచేసి దేశానికి నాడు సేవలందించడంతోపాటు కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ఎమ్మెల్యేగా, మంత్రిగా రెండు నియోజకవర్గాలను రాష్ట్రం లోనే గొప్ప ఆదర్శవంతమైన నియోజకవర్గాలుగా తీర్చిదిద్దుతూ అభివృద్ధికి తనకు తానే సాటి అని నిరూపించుకున్న గొప్ప అభిమాన నేత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రె డ్డి అని అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్,చక్కెర వీరారెడ్డి,కోడి మల్లయ్య,నిజాముద్దీన్,అజీజ్‌పాష,కోలపూడి యోహాన్,అట్లూరి హరిబాబు, లచ్చుమళ్ల నాగేశ్వరరావు,సైదామేస్త్రీ,కోడి ఉపేందర్‌యాదవ్,గంజి శివ,పిచ్చయ్య,జక్కుల నరేందర్,కోతి సంపత్‌రెడ్డి, వల్లపుదాసు కృష్ణగౌడ్,తేజావత్ సైదులునాయక్, రవినాయక్,పాశం రామరాజు,చప్పిడి సావిత్రి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జిప్సి అనాధాశ్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు సీ్వట్లు,భోజనం ఏర్పాటు చేశారు. పట్టణంలోని 17, 18 వార్డులలో గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సైదామేస్త్రీ,బంటు సైదులు మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో చిటా ్యల అమర్‌నాథ్‌రెడ్డి,బెల్లంకొండ గురవయ్య,మేళ్లచెరువు ముక్కంటి,పాశం రామరాజు,జక్కుల మల్లయ్య,జక్కుల శంభయ ్యలు పాల్గొ న్నారు. లోకల్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార ్య క్రమంలో షేక్ రఫీ,వెంకన్న,లింగరాజుతోపాటు ఐఎన్‌టియుసి నాయకులు మేళ్లచెరువు ముక్కంటి,చలిగంటి జానయ్య,మద్దం నాగేందర్,బెల్లంకొండ గురవయ్య త దితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు సన్నిధిన మంత్రి ఉత్తమ్ గోత్రనామాలతో అభిషేకములు



మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగసన్నిధిన శుక్రవారం శ నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు కార్యక్రమాలలో భాగంగా ఉత్తమ్ దంపతుల గోత్ర నామాలతో పంచామృత అభిషేకములు, ప్రత్యేక అర్చనలు జరిపించారు. తదుపరి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కాకునూరు భాస్కర్‌రెడ్డి,చాగంరెడ్డి గోవిందరెడ్డి,ఇరిగెల రామకృష్ణారెడ్డి,ముడెం వెంకటరాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గజ్జెల కొండారెడ్డి,శంకరరెడ్డి,నాగెళ్ల సత్యనారాయణరెడ్డితోపాటు ధర్మకర్తలు,అధిక సంఖ్యలో ఉత్తమ్ అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ జన్మదినం ప్రార్ధనలు



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్త మ్‌కు మార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శు క్రవారం ఉస్మానియా మజీద్‌లో ముస్లిం మైనార్టీలు ప్రత్యేక నమాజ్,ప్రార్ధనలు చేసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార ్యక్రమంలో భాగంగా డిసిసి మాజీ ఉపాధ ్యక్షులు, మజీద్ కమిటి మాజీ అధ్యక్షులు ఎస్‌కె.మన్సూ ర్‌అలీ మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవతో హుజూర్‌నగర్ అభివృద్ధిలో తనదైన శైలిలో అభివృద్ధి చేస్తూ నియోజకవ ర్గంలో ముస్లిం మైనార్టీల ఈద్గాలు, కబరస్తాన్‌లకు, షాదీఖానా, ఉర్దుఘర్ ల కు నిధులు కేటాయించి మైనార్టీల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా,హాజీ అబ్దుల్ మజీద్, షేక్ బిక్కన్‌సాబ్,

## నేరాలు-దారుణాలు

### అనుమతి లేని విత్తనాల సీజ్

గరిడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చవ్వారిగూడెం గ్రామంలో అనుమతి లేకుండా అమ్ముతున్న వరి విత్తనాలను అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. చెవ్వారి గూడెం గ్రామానికి చెందిన తిప్పన రామ్ రెడ్డి అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా వరి విత్తనాలను అమ్ముతుండగా పట్టుకొని అధికారులు సీజ్ చేశారు. మిర్యాలగూడ శివారులోని తుమ్మడం గ్రామానికి చెందిన కొంతమంది చెవారిగూడెం గ్రామం నుంచి అనుమతులు లేని విత్తన బస్తాలను ఆటోలో తీసుకెళ్తుండగా నేరేడుచర్ల పట్టణ శివారులో పోలీసులు పట్టుకున్నారు. విషయంపై ఆరా తీయగా అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిసిందని, దీంతో గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఆధ్వర్యంలో చెవ్వారికి గూడెం గ్రామానికి వెళ్లి తిప్పన రామ్ రెడ్డి కి చెందిన గోదాంలో అనుమతులు లేకుండా ఉన్న 150 బస్తాల వరి విత్తనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, సీఐ చరమంద రాజు మాట్లాడుతూ వరి విత్తనాలను అనుమతులు లేకుండా ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ విత్తనాల అమ్మిన అనుమతులు లేకుండా వరి విత్తనాలను విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, గరిడేపల్లి ఏఎస్ఐ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ



హుజూర్‌నగర్ రూరల్,జూన్20,ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రములో గోపూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తం గా అర్చకులు నిర్వహించారు. ములుగు భాస్కర్, వీణా,గింజల నరేందర్‌రెడ్డి, వాసంతి , జూలకంటి ఉపేందర్, మమత , బి వెంకట శేషగిరిరావు, వేదావతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు,ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, జూలకంటి ఉపేందర్, సురభి సైదులు, సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, వీరస్వామి, సతీష్, అనసూర్యమ్మ, లక్ష్మమ్మ, శాంతమ్మ,అరుణ,కావేరి,ఆలయ సిబ్బంది, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 2వ వార్డు పరిధిలో గల మల్లన్ననగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం పట్టణానికి చెందిన ఊరె వెంకయ ్య దంపతు లు విద్యార్థులకు రూ.5 వేల విలువ గల 230 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్, ఆర్యవైశ్య నాయకుడు ఊరె వెంకయ్య మాట్లాడు తూ విద్యార్థులు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్‌ఎం సాముల వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు అనిత,వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్ జక్కుల శంభయ్య,వాసవి క్లబ్ వాసవి వనితాక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

**కోదాడ, జూన్ 20, ప్రభాతవార్త:**
భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారాసీతయ్య ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని, భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, రహీం, తెప్పని శ్రీను, గంధం యాదగిరి, షాబుద్దీన్, బాజాన్, బాగ్దాద్, ముస్తఫా మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ నిత్యం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పేదల కోసం నిరంతరం పనిచేస్తున్న తమ అభిమాన నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్కెర చిన్నపరెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధుసుదన్, మిల్లర్స్ నీలా సత్యనారాయణ, జయప్రకాష్, కొత్త బ్రహ్మయ్య

## ఆపదలో ఉన్న సభ్యులకు అండగా సంఘం



**కోదాడ, జూన్ 20, ప్రభాతవార్త:**
ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ తెలిపారు. శుక్రవారం పట్టణంలో పండ్ల వ్యాపారస్తుడు షేక్ బడే బాబు అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం వారి నివాసానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి వెళ్లి బడే బాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, బాబా, సున్ని, శేషు, నరసింహారావు, కరుణ, తాజ్ బాబా, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి బహిరంగ కౌలు వేలం



**చిలుకూరు జూన్ 20 ప్రభాతవార్త**
మండలంలోని బేతవోలు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ భూమి వేలంపాటను ఎండోమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దేవాలయ భూమి 23 ఎకరాలకు సంబంధించి కౌలు వేలం పాటను నిర్వహించారు ఈ వేలం పాటలో నలుగురు రైతులు 25 వేల రూపాయలు డిపాజిట్ కట్టి వేలంపాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో రైతు వట్టికూటి నాగయ్య ఏడు లక్షల 5 వేల రూపాయలతో దేవాలయ భూమి కౌలు వేలంపాటలో దక్కించుకున్నారు. కౌలు వేలంపాట రెండు సంవత్సరాలకు సంబంధించి ఉంటుందని దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు ఈ వేలం పాట లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సురభి రాంబాబు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు రెమిడాల ఆనందరావు అక్కినపల్లి జానకి రామ చారి బిట్టు అనంతయ్య పెండెం వీరస్వామి బెజవాడ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం పంపిణీ



**మునగాల జూన్ 20 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఇందిర వృద్ధాశ్రమానికి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మునగాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవేటి వేంకట గురుమూర్తి పుట్టినరోజు వేడుకలో భాగంగా ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో బస్తా బియ్యం ,మిఠాయిలు,పండ్లు వృద్ధులకు ,వికలాంగులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు సంతోషకర వేడుకలో అనాథలను ఆదుకునే విధంగా ఆర్థిక చేయూతతోపాటు వారికి అవసరమైన నిత్యవసర సరుకులు అందించి వారి యొక్క జీవన మనుగడకు ఉపకరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ కాపర్తి .మణికంఠ కుమార్,వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి. ప్రవీణ్, సెక్రటరీ కంధిబండ .సంతోష్, కోశాదికారి బ్రహ్మదేవర. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు.



**కోదాడ, జూన్ 20, ప్రభాతవార్త:**
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్,నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది




## 24వ తేదీన డ్రా

**నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:**
బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 202526 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు ఒకటవ తరగతి డే స్కాలర్, ఐదవ తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకుగాను ఈనెల 24వ తేదీన డ్రా తీస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 24న ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్లో జరిగే డ్రాకు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో చదువుకునేందుకు ఆసక్తి కలిగిన ముస్లిం, క్రైస్తవుల, బౌద్ధులు, సిక్కులు, జైనుల పిల్లలు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధికారులు తెలిపారు. జనవరి 2025 నుండి జూన్ 30వ తేదీ మధ్యకాలంలో అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న ధ్రువపత్రాలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలి. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము ఐదు లక్షల రూపాయల లోపు ఉండాలన్నారు. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ కింద రెండు విడతలుగా 20 లక్షల రూపాయలు అందజేయడంతో పాటు విమానం ప్రయాణ చార్జీలు 60 వేల రూపాయలు ఇవ్వనున్నారు. ఈనెల 30 లోపు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

**నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు అమలు చేసేందుకు అనుమతి వచ్చేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీ చేసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఈ క్రమంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని బీసీ నేతలు కోరుతున్నారు.

## బిజెపి నాయకుల సంతాపం

**నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పాచిన కొండయ్య శుక్రవారం మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బిజెపి నాయకులు కొండయ్య పార్థివ దేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మండలంలో బిజెపి పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని ఆయన మృతి పార్టీకి తీరని లోటని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బిజెపి నాయకులు రౌతు కళ్యాణ్, గోపాలకృష్ణ, నాగరాజు తదితరులు సంతాపం తెలిపారు.

## 1129 దరఖాస్తుల స్వీకరణ

**నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:**
మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు ముగిసాయి. 1129 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ సరిత తెలిపారు. తెల్లబెల్లిలో 35 దరఖాస్తులు, రామాపురంలో 179, చాకిరాలలో 114, సిరిపురంలో 201, నడిగూడెంలో 52, రత్నవరంలో 113, ఎకలాస్ఖాన్పేటలో 20, బృందావనపురంలో 74, వల్లపురంలో 40, కాగిత రామచంద్రపురంలో 53, కరివిరాలలో 248 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులన్నీ ఆన్లైన్ చేశామన్నారు.

# చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ ను మాఫీ చేయాలని వినతి

*రామన్నపేట, జూన్20 ప్రభాతవార్త*

చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ లను మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయించి సహకార సంఘాలను బతికించాలని కోరుతూ చేనేత రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామేశ్వరం, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరు లక్ష్మీ మ్రనరసయ్య ,మోత్కూరు చేనేత సహకార అధ్యక్షులు జల్ది రాములు కలిసి శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టి ఎస్ డి డి సి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లను కలుసుకొని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాపోలు నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ కేవలం 50 కోట్ల రూపాయల లోపు మాత్రమేనని ,ఈ క్యాష్ క్రెడిట్లను మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయిస్తే చేనేత సహకార సంఘాలు మరల పునర్ వైభవం



చెందుతాయని, చేనేత కార్మికులకు పని కల్పించే అవకాశం దొరుకుతుందని ఆయన తెలిపారు. అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి టీఎస్ డిడీసి చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి లు వినతిపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి క్యాష్ క్రెడిట్ మాఫీ చేయించి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయించి చేనేత సహకార సంఘాల పునర్ వైభవానికి కృషి చేస్తామని హామీలు ఇచ్చినట్లు నరసింహ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయం

*రామన్నపేట, జూన్ 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని బోగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్, నోట్ బుక్స్ ,ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతులలో ప్రథమ ,ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్తులు పాఠశాలకు అవసరమైన కనీస వసతులు కల్పించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఒకటో తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాధికారి గవ్వ జ్యోతి ప్రధాన ఉపాధ్యాయులు ముసుకు వెంకట్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే. శేఖర్ దాతలు కూనూరు సాయికుమార్ గౌడ్ ,మల్లేశం గౌడ్, మంజుల, మమత ,చింతల వెంకటేశం, ఏ ఏ పీ సి చైర్మన్ అంతటి ధనమ్మ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీలత, కే. శేఖర్, కే. సదానందం గ్రామస్తులు, తల్లిదండ్రులు, మేరి కృష్ణ ,ఆంజనేయులు, నరసింహ, కడారి శీను, ధనుంజయ, అవంతిక ,రజిత, నవనీత, మానస, సంతోష, కళ్యాణి ,మంగమ్మ, భాస్కర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కాలేజీ గ్రౌండ్ ను కాపాడాలని కలెక్టర్ కు వినతి

*భువనగిరి రూరల్ జూన్ 20 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంటుందని, భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించడాన్ని విరమించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ మాట్లాడుతూ,.... ప్రభుత్వం విద్యారంగ సంస్థలను తరలించడం, కళాశాల మైదానంలో ఇతర సంస్థల కార్యాలయాల ఏర్పాటును వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎలాంటి జోక్యం చేసుకోకుండా విద్యారంగానికి మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా సంస్థలు ఇతర సంస్థలకు ఇవ్వడానికి ప్రయత్నిస్తే యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి



ఉంటే విద్యారంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,జిల్లా నాయకులు పాదరాజు ఉమాశంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,రత్నపురం శ్రీశైలం,ఎదుగని సంతోష్,గుళ్లన తిరుమలేష్,ఉషాకిరణ్,పెంటబోయిన నాగరాజు,నాగు వినోద్,తుమ్మల నగేష్ ,పృధ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణ రాష్ట్ర దేవాలయాల ఉద్యోగ జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు

*భువనగిరి, జూన్ 20ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని6 ప్రధాన దేవాలయాలలోని ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నష్టపోతు ఇబ్బందులు పడుతున్నట్లు ఇంటర్నే పరిష్కరించి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు తెలిపారు. ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం పలువురికి వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. సానుకూల స్పందన వచ్చినప్పటికీ తమ న్యాయమైన కోరికలు అమలు జరగడంలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాలలోని ఉద్యోగుల డిమాండ్లను ఆయన మీడియాకు వివరించారు. జి.వో.888 ను దేవాలయాలలో ఉన్న పోస్ట్ లకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సవరణ చేయాలని,జి.వో.261 లో కూడా పాచక పోస్టు లేని దేవాలయాలలో మంజూరు చేయాలని, అలాగే పదోన్నతులు కల్పించాలని వివరించారు.రిటైర్మెంట్ దగ్గరలో ఉండి బదిలీ కాబడిన ఉద్యోగులను వారి మాతృసంస్థ కు బదిలీ చేయాలన్నారు. పేపర్ ప్రమోషన్ పొందిన వారిని ఖాళీననుసరించి వారి మాతృసంస్థకు బదిలీ చేయాలన్నారు. చిన్న క్యాడర్ ఉద్యోగులను వారి మాతృసంస్థకు బదిలీ చేయాలని, అలాగే క్యాడర్ స్ట్రెంథ్ లో పోస్ట్ లేకున్నా బదిలీ కాబడిన ఉద్యోగులను వారి మాతృ సంస్థకు బదిలీ చేయాలని తెలిపారు. అన్ని ప్రధాన దేవాల యాలలో సర్వీస్ రూల్స్ ను ఒకేవిధంగా అమలు జరపాలని, దేవాలయ సిబ్బందియొక్క మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులను వెంటనే పరిష్కరించి వారికి కారుణ్య నియామకాలు చేసి వారి కుటుంబ ాలను ఆదుకోవాలని రమేష్ బాబు



డిమాండ్ చేశారు. ఆయా దేవాలయాలలో క్యాడర్ స్ట్రెంథ్ లో ఖాళీగా గల పోస్ట్ లను రెగ్యులర్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని, డి.సి క్యాడర్ దేవాలయాలకు 30!! ఎస్టాబ్లిష్మెంట్ చార్జెస్ పూర్తిగా ఎత్తివేయాలన్నారు.రిలీజియస్ సిబ్బంది, సెక్యులర్ సిబ్బంది యొక్క వేతనవ్యత్యాసాలను సవరించాలని రమేష్ బాబు ఈ సందర్భంగా కోరారు. జూశెట్టికృష్ణ దయానంద్ తదితరులు పాల్గొన్నారు




# రెడ్ క్రాస్ కార్యాలయంలో నేడు మెగా రక్తదాన శిబిరం

*భువనగిరి రూరల్ జూన్ 20 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయ ప్రారంభోత్సవం కలదుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్!! రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు ఎం హనుమంతరావు, డిసిపి అక్షాంశ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్లు హాజరై శనివారం ప్రారంభిస్తారు. అనంతరం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఆ తదుపరి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ భువనగిరి శాఖ తోడ్పాటుతో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా, డివిజన్, భువనగిరి పట్టణ, మండల శాఖల ప్రతినిధులు రక్తదానం చేస్తారు. యువతను సేవా మార్గంలో నడిపించాలన్న లక్ష ్యంతో కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ ,పాఠశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తుంది. పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, గుండె నొప్పులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన అటువంటి చర్యలు మీద సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు రెడ్ క్రాస్ ప్రతినిధులు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

*బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త:*

ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జైనపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండేలా గూడెం కు చెందిన డ్యాగల కిరణ్( 26) గత కొంతకాలంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నివాసము ఉండేవాడు. అమెజాన్ ఆన్లైన్ కొరియర్ గా పని చేస్తూ గత మూడు సంవత్సరాల క్రితం అమ్మాయిని ప్రేమించిన విషయంలో, ఆర్థిక ఇబ్బందుల వలన తరచూ బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మండల పరిధిలోని జైన పల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి డ్యాగల ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

*భువనగిరి, జూన్ 20 ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రమావత్ మాన్సింగ్ (43) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రామావత్ మాన్సింగ్ (పోలీస్ కానిస్టేబుల్ నెం. 4581), యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో 2020 సంవత్సరం నవంబర్ 1వ, తేదీ నుండి (బ్యాచ్ 2020) పనిచేస్తున్నారు. ఇతడు నల్గొండ జిల్లా త్రిపురారం మండలం, డొంకతండ గ్రామ హ్యాంలెట్ కన్యతండ గ్రామవాసి మంగ్త కుమారుడు. ప్రస్తుతం అబ్దుల్లాపూర్మెట్ మండలం, మైత్రివనం కాలనీ, తొర్రూర్ గ్రామంలో నివసిస్తున్నారు, 19న రాత్రి సుమారు 7:30 గంటల ప్రాంతంలో, ఘట్కేసర్ ఓ. ఆర్. ఆర్. సర్వీస్ రోడ్డు నుండి పెద్ద అంబర్పేట్ వైపు పల్సర్ బైక్(టి. ఎస్. 05 హెచ్ 5900) పై వెళుతుండగా, పసుమాముల గ్రామం సమీపంలో (హయత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని) ఓఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో గిళీ12 గిది 9612 నంబర్ గల టిప్పర్ లారీ ని ఢీకొట్టారు. నిరక్ష ్యంగా ఎటువంటి హెచ్చరిక సూచికలు, భద్రతా జాగ్రత్తలు లేకుండా ఆపి ఉండడంతో మాన్సింగ్( ్జ 4581)నడుపుతున్న బైక్ నిలబడి ఉన్న టిప్పర్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతను అక్కడికక్కడే మరణించాడు.

# భవిత కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలి





*చండూరు,20జూన్,ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలో చేపట్టిన భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి,తనిఖీ చేశారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె ఓపి,ఏఎన్‌సి రిజిస్టర్‌లను,ఇతర రిజిస్టర్‌లను పరిశీలించారు.పిహెచ్‌సికి ప్రసవంకోసం వచ్చిన కేసులు,ఆసుపత్రినుండి ఏరియాఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల వివరాలు పరిశీలించారు.ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై పిహెచ్‌సి డాక్టర్‌లతో చర్చించారు.పిహెచ్‌సిపరిధిలో ఎలాంటి మాతాశిశు మరణాలు సంభవించకుండా చూసకోవాలని,గర్భిణీ స్త్రీలకుఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ముఖ్యంగా మహిళల్లో రక్తహీనతలేకుండా ఐరన్ మాత్రల పంపిణి వంటివి చేపట్టాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఇన్చార్జ్ ఆర్డీవో రమణారెడ్డిలతో కలిసి ఏరియా ఆసుపత్రికోసం చండూరు పెట్రోల్‌పంపు పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు.తదనతంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అంతేకాక కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను పరిశీలించారు.పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల రేకులషెడ్‌లో నిర్వహిస్తుండగా,రెండు రోజుల్లో రేకులషెడ్‌నుండి పిల్లను పక్కా భవనంలోకి మార్చాలని తహసీల్దార్‌లను ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి,పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వర్‌రావు,ఇతర అధికారులు ఉన్నారు.

# బాలికల విద్యతోనే మహిళా సాధికారత



*చింతపల్లి,20జూన్,ప్రభాతవార్త:*

బాలికల విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధి బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్లోని బాలికలకు బాలికా సాధికారతపై విద్యాశాఖ ,ఐసిడిఎస్,వైద్యశాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలు శాఖల అధికారలు మాట్లాడుతూ బాల్యవివాహాలతోకలిగే అనర్థాలు,బాల కార్మికులచట్టం,గృహహింస చట్టం పోక్సో యాక్ట్ ,చైల్డ్‌లైన్,సఖీ సెంటర్,భరోసా సెంటర్ హెల్ప్‌లైన్‌నెంబర్లు 181,100,1098పై అవగాహన కల్పించారు.(కిషోర బాలికల విద్య)బాల్య వివాహాలవల్ల కలిగే అనార్థాలు,పోషణ విద్య, ఆడపిల్లలు ప్రస్తుతం సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు,కిషోర ప్రాయంలో జరిగే మార్పుల గురించి అవగాహన కల్పించారు.అలాగే దత్తత తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు.బాలికలు పాఠశాలలో చదవడానికి తల్లులు మరింత ప్రోత్సాహాన్ని అందించాలన్నారు.బాలికలపట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని పేర్కొన్నారు.వారిని ప్రాథమిక విద్యతోపాటు ఉన్నత విద్య పూర్తిచేయడానికి సహకరించాలని,బాలికల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అస్మా,కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వాసవి,ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు పార్వతి,సుగుణ, అంజమ్మ,రాము, కురంపల్లి స్కూల్ టీచర్ విజిత, ఎంఎల్‌హెచ్ పి.శిరీష, యాదయ్య,పద్మావతి, స్కూల్ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపికి నియోజకవర్గంలో బలమైన అవకాశాలు



*గట్టుప్పల్,20జూన్,ప్రభాతవార్త:*

మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గోసుకొండ వెంకటేష్ ఆధ్వర్యంఓల హైద్రాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి,షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బొక్కని నరసింహులును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.మునగోడులో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, అందరిమద్య సమన్వయాన్ని పెంచుతూ త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించాలనే యోచనలో ఉన్నామని అన్నారు. నియోజకవర్గంలో టిడిపి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. నియోజకవర్గంలోని నాయకులు కొలన వేణుగోపాల్ రెడ్డి,గోసుకొండ వెంకటేష్‌లతో సమావేశమై రాబోయే సంస్థాగత ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

*డిండి, జూన్ 20, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి ముగ్గురు తీవ్రంగా గాయపడిన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండిలోని ఈద్గా వద్ద శ్రీశైలం నుంచి హైదరాబాద్ వెళ్తున్న బెలినో కారు నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వలన అతివేగంగా దూసుకొచ్చి రెండు కరెంటు పోల్స్ ఢీకొంది. దీంతో స్తంభాలు విరిగి క్రింద పడిపోయాయి. 11 కెవి వైర్లు కింద పడడంతో పెను ప్రమాదం తప్పింది. కారులో డ్రైవర్ అభిక్‌రాయ్ తో పాటు వాళ్ల బంధువులు ఇద్దరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు .అంబులెన్స్ పిలిపించి మెరుగైన వైద్యం కోసం పోలీసులు పంపించారు. విద్యుత్ జూనియర్ లైన్ మేన్ ప్రేమ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## విస్తృతంగా డ్రంక్అండ్ డ్రైవ్ టెస్టులు

*కొండమల్లేపల్లి,20జూన్,ప్రభాతవార్త:*

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతోపాటు కేసులు నమోదు చేసి జైలుకుపంపుతామని ఎస్ఐఅజ్మీరారమేష్ తెలిపారు.శుక్రవారం పెండ్లిపాకల ఎక్స్‌రోడ్‌వద్ద జాతీయ రహదారులపై వాహనాల తనిఖీ చేపట్టారు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టబద్ధమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పలువాహనాలను ఆపి,వాహన పత్రాలను పరిశీలించారు.రాంగ్ రూట్‌లో ప్రయాణాలు నేరమని, వాహనదారులు రాంగ్ రూట్‌లో దొరికితే కేసులు నమోదు చేస్తామ న్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని,వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని,అతివేగంతో ప్రాయాణిస్తే ప్రమాదాలబారిన పడి కుటుంబాలపరంగా,ఆర్థికంగా నష్టపోతారని అన్నారు.వాహనాలను జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు.

## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

*నాంపల్లి,20జూన్,ప్రభాతవార్త:*

మండలంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ శుక్రవారం దేవరకొండ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. దేవత్‌పల్లి,దామెర,నేరెళ్లపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని,విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి సమయానుకూలంగా బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.విద్యాసంస్థలు ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా బస్సుసౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ,బస్సులు లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి,విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు, అందుకు డిపో మేనేజం హామీ ఇచ్చారని తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో వలమల్ల ఆంజనేయులు,శ్రీధర్,నరేష్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

*మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెం కటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.




## పేదల సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



*చండూరు,20జూన్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారధ్యంలో ప్రజా పాలనలోనే పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారుల ఇళ్లకు ముగ్గుపోశారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లులేని నిరుపేదల సొతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన నాంపల్లి శోభ శేఖర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు డా.కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం,పార్టీ నాయకులు భూతరాజు వేణు,సంకోజు బ్రహ్మం, గండూరి జనార్ధన్,మంచుకొండ సంజయ్,కారింగు రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య,పన్నాల శ్యామ్,బుచ్చాల ప్రవీణ్,భూతరాజు సూర్యం, ఉన్నారు.

## బాలల చట్టాలపై కెజిబివిలో అవగాహన



*చండూరు,20జూన్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోగల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో శుక్రవారం బాలల చట్టాలపై విద్యార్థినిలకు బాలల పరిరక్షణ విభాగం ఆఫీసర్ ఆర్.తేజశ్రీ పాల్గొని అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, వ్యక్తిగత పరిశుభ్రత,న్యూట్రిషన్,బాలల హక్కులు,తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జె.యాదమ్మ,మహిళ శిశు సంక్షేమ శాఖ సంద్య,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ బేస్లీ,సపర్వైజర్ హెల్త్ డిపార్ట్‌మెంట్ కస్తూరిబా గాంధీ సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.


## లబ్దిదారుల ఇండ్లకు భూమి పూజ

*గట్టుప్పల్,20జూన్,ప్రభాతవార్త:*



మండలంలోని వెల్మకన్నె గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.లబ్దిదారుల ఇండ్ల ప్రాంగణంలో ముగ్గుపోసి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించడంతో స్థానికలలో ఉత్సాహ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులు మాట్లాడుతూ ఇది పేదలకోసం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న గొప్పనిర్ణయమని,పేదల ఇంటి కల నెరవేర్చేందుకు ఇది తొలి అడుగు అని,త్వరలో నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ,మాజీ సర్పంచ్ దెందే బీరపప.మాజీ ఎంపిటిసి చాపల మారయ్య,తలకోల గోపాల్‌రెడ్డి,రావుల పర్వతాలు,గ్రామశాఖ అధ్యక్షుడు నూర్‌మహమ్మద్,బాలం మహేష్,కంపె దుర్గయ్య,భీమనపల్లి మల్లయ్య,రాములు, రమేష్,సైదులు, హుస్సేన్,తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కేతేపల్లిలో భూబాగోతం -అక్రమంగా రైతుబంధు పొందుతున్న రైతులు





ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 20

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లోని ఎండార్స్మెంట్ నోటీస్ భువనగిరి సుధీర్ తండ్రి లూకాస్ సర్వేనెంబర్ 147/ఓ 1 లోని విస్తీర్ణం రెండు ఎకరాల భూమి 2018 లో పట్టా నమోదు జరిగింది . కానీ ఇట్టి మార్పు కి సంబంధించి అమెండ్ మెంట్ నందు నమోదు లేదు ప్రస్తుతం వేరే పేరున నూతన పట్టాదారు పాసుపుస్తకం కూడా పొందియున్నారు. భూమి లేకుండా పాస్ బుక్ పొందిన రైతు. ఆర్ఎస్ఆర్ రికార్డు ప్రకారం భూమి తక్కువగా ఉన్నప్పటికీ పట్టాదాడు పాస్ బుక్ లో భూమి ఎక్కువగా చూపిస్తున్న రెవెన్యూ సిబ్బంది రైతులు. రెవెన్యూ సిబ్బంది దళారులు కుమ్మక్కై రైతులకు పట్టాదారుని పాస్ బుక్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు రైతుబంధును ఆసరాగా చేసుకొని రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై రైతుబంధు పొందుతున్న కేతేపల్లి గ్రామ రైతులు 70 ఎకరాల పైన సర్వే నెంబర్ 98 లో ఆర్ఎస్ రికార్డు ప్రకారం 11 ఎకరాల 6 గుంటలు పట్టాదారుడు పాస్ బుక్ లో 16 ఎకరాల 31 గుంటలు కలదు. సర్వే నెంబర్ 131.136. 98. 136, 132 19236 385 432 434 416 471 472 556 595 346 375 సర్వే నెంబర్లలో ఎకరాల గుంటల భూమి తేడా ఉంది. పట్టాదారుని పాస్ బుక్ లో 30 ఎకరాల 26 గుంటలు భూమి తేడా ఉంది అక్రమంగా రైతుబంధు పొందుతున్న రైతులపై అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కేతేపల్లి గ్రామ ప్రజలు రైతులు కోరుచున్నారు.




## కిషోర బాలికల సాధికారత పై అవగాహన సదస్సు



ప్రభాతవార్త నకిరేకల్ జూన్20

నకిరేకల్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెడ్ సేన్సిల్ స్కూల్ లో కిషోర బాలికల సాధికారత పైన అవగాహణ కల్పించారు. బాలికలకు విద్యా ప్రాధాన్యత చిన్నపిల్లలకు పెళ్లి చేయ డంపై బాల్య వివాహాలు. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకో వడం. మేనరిక వివాహాలు చేయకూడదు. విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశాలపై నకిరేకల్ సీడీపీఓ అస్రా అంజుమ్ అవగాహణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అనిత, ఎం.ఎల్.హెచ్.పి శృతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, భవానిస్కూల్ టీచర్,వెంకటరమణ,డి హెచ్ ఈ డబ్ల్యూ శ్రీదేవి,ఆశ్రీత ఎన్జీవో నుండి ఝాన్సీ, ఏఎన్ఎం మంగమ్మ రేణుక, అంగన్వాడీ టీచర్స్ సుజాత, ధనమ్మ, ఆశ శోభారాణి , పాల్గొన్నారు.

## టాప్రా పెన్షనర్ల భవనాలు ప్రారంభోత్సవానికి హాజరు కావాలి

చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్స వానికి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లు హాజరుకావాలని సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు కుకుడాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ ఎదురుగా కృష్ణానగర్లో ఈ నూతన భవనాన్ని ఈనెల 22న ప్రారంభిస్తారని తెలిపారు.

## కేతేపల్లి గ్రామ కార్యదర్శి సస్పెండ్

కేతేపల్లి . ప్రభాతవార్త .జూన్ 20

సరైన పత్రాలు లేకుండానే ఇంటి ధ్రువపత్రాన్ని జారీచేసి విధుల పట్ల నిరక్ష ్యం వహించినందుకు కేతేపల్లి గ్రామ పంచాయతీ గ్రేడ్3 కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కేతేపల్లి లోని ఇంటి నెంబర్ 2 97/1 కు సరైన పత్రాలు లేకుండానే ఇంటి ధ్రువ పత్రం జారీ చేశారని, అంతేకాకుండా 2015 16 గ్రామపంచాయతీ రివిజన్ రిజిస్టరు లో నమోదు చేయకుండానే ఇంటి ధ్రువ పత్రాన్ని మంజూరు చేశారని ఆ ఉత్తరులో పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అతనిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ సమయంలో ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కార్య స్థానాన్ని వదిలి వెళ్ళకూడదని వెంకటేశ్వర్లును ఆదేశిం చారు. కేతేపల్లి కార్యదర్శి పదవికి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో ఓటమి భయం తోనే రైతు భరోసా

కట్టంగూర్, జూన్ 20, ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ఓటమి భయంతోనే ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తున్నారని బిజెపి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు అన్నారు. శుక్రవారం కట్టంగూర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడుకార్లు ఇవ్వని రైతు భరోసా ఎన్నికల ముందు ఇవ్వడం రైతులు, ప్రజలు గమనిస్తున్నారన్నారు. అమలు కానీ హామీలన్ని ఇచ్చి అధికారం లోకి రాగానే నిధులు లేవని చేతులు దులుపుకునే ప్రయత్నం ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసిన ఈ ఎన్నికలలో సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోదీ 11ఏళ్ల పరిపాలనలో అభివృద్ధి పనులకు దేశ రక్షణకు మద్దతుగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి ఓటు వేయాలని ప్రజలు బలంగా నిర్ణయించుకున్నారు. ముందు రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ఈ సమావేశంలో జూలూరి నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు గౌడ్, ఐతగోని శివ, చొక్కల్లా చరణ్, కాడింగు శ్రవణ్, కొరివి నాగరాజు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన కార్ ఓనర్, డ్రైవర్ మహమ్మద్ ఇస్మాయిల్ అకాల మరణం చెందడంతో చిట్యాల కార్ అసోసియేషన్ సభ్యులు ఇస్మాయిల్ మృతికి సంతాపం తెలియజేస్తూ 17000 రూపాయలు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, ఉపాధ్యక్షుడు అమరోజు వెంకన్న , కోశాధికారి నిరంజన్, విటల్, కన్నెబోయిన శ్రీను, బూడిద శేఖర్, ఎస్.కె ఇబ్రహీం, అమరోజు మదన్, మేకల వెంకన్న, ఎస్.కె జావేద్, జిట్ట వెంకన్న, జిట్ట దశరథ , పురం ప్రశాంత్, ఉయ్యాల రాజు, పోకల ఉదయ్, పిల్లి శ్రీకాంత్, ప్రసాద్, జిట్ట సాయి, కర్రె లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ విద్యారంగ వ్యవస్థ పై వీరేశం సమీక్ష సమావేశం

నకిరేకల్ . ప్రభాతవార్త .జూన్ 20



నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ విద్యారంగ వ్యవస్థ పై సమీక్ష సమావేశం . నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేయాలనీ..ప్రైవేట్ పాఠశాలకు ధీటూగా ప్రభుత్వ పాఠశాలలు..తీర్చి దిద్దాలని.. కోరారు.ప్రభుత్వ బడులల్లో విద్యారుల సంఖ్య పెంచాలనీ, కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులు మెరుగుపరుచుకోవాలిని సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ రజిత. శ్రీనివాస్ గౌడ్ ఆయా మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు

## చదువులలో రాణించాలంటే యోగాతో మెడిటేషన్ చేయాలి



చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త

చదువుల్లో రాణించాలంటే యోగాతో మెడిసిన్ చేయాలని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. ప్రపంచ యోగా దినోత్స వం సందర్భంగా శుక్రవారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగ పై అవగాహన సదస్సు నిర్వహించారు. యోగ మెడిటేషన్ వలన విద్యార్థులకు మానసిక ప్రశాంతత తో పాటు ఏకాగ్రత లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, పిఎటి జానకి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మేడబోయిన శ్రీను తదితరులు ఉన్నారు.

## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

చిట్యాల, జూన్ 20, ప్రభాతవారా

ర్తాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెం 7 ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమ పారదర్శకత ను నిరూపించుకోవాలని కోరారు. ఇండ్ల లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీ లు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, వాటిని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేసి, బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల పంపిణీ లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు భాధ్యతలు వహించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసిధ్న వస్తుందని హెచ్చరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమారస్వామి,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, పంది నరేష్, మెట్టు నర్సింహా, గుడిసె లక్షి ్మనారాయణ, కందగట్ల గణేష్, కోనేటి రాములు,నకిరేకంటి రాములు వెంకన్న పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్లు..



నకిరేకల్. ప్రభాతవార్త .జూన్ 20

మండలంలోని మండలాపురం గ్రామంలో 45 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఈ నియెజకవర్గం కి 3500 ఇందిరమ్మ ఇండ్లలను మంజూరు చేయించారు.!గడిచిన ప్రభుత్వంలో ఎలాంటి ఇండ్ల ఇవ్వలేదు..మండలాపురంలో 45 ఇండ్లలకు శంకుస్థాపన చేశాం..ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్ల లను ఇచ్చారు, మళ్లీ నేడు ఇందిరమ్మ ఇండ్లలను ఇస్తున్నాం..ఇండ్లు లేని ప్రతి పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం..విడుతల వారిగా లబ్దిదారులను ఎంపిక చేస్తాం..22 తారీఖున 3500 మందికి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తాం..గడిచిన ప్రభుత్వంలో 8 లక్షల కోట్లు అప్పు చేశారు.. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నాం..ఈ కార్యక్రమంలో పూ జర్ల శంబయ్య ఏసు పాదం లింగాల వెంకన్న ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు

## వర్క్ షాప్ ను జయప్రదం చేయాలి

చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త

ఈనెల 24న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నకిరేకల్ డివిజన్ వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వర్క్ షాప్ కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కల్లూరి కుమారస్వామి, గుడిసె లక్షీ ్మనారాయణ, నకిరేకంటి రాములు, కోనేటి రాములు, రెడపాక మల్లయ్య, యాదయ్య, నరసింహా, ఇస్తారీ, శంకరయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సందర్శన

భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినులు

ఇంటర్మీడియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**నల్గొండ టౌన్ జూన్ 20, ప్రభాతవార్త:** భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ సంవత్సరం కళాశాలలో నూతన ప్రవేశాలు, ఇదివరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను, ఇటీవల కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులు ఇతర అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ సుధారాణి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు .ఏ పాఠశాల నుండి వచ్చారని? పదవ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయని ? జీవితంలో మీ ఆశయాలు ఏంటని ?అందుకు ఎలా కష్టపడుతున్నారని? అడుగుతూనే ఇంజనీరింగ్ లో మంచి కోర్సులు సంపాదించేందుకు అలాగే భవిష్యత్తులో మంచి మంచి కంపెనీలలో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన మెళకువలను గురించి తెలిపారు.ఒక మంచి ఇంజనీర్ కావాలంటే చేయాల్సిన పనులను ,అలాగే మంచి డాక్టర్ అయ్యేందుకు చదువులో ఎలాంటి పద్ధతులు అవలంబించాలో సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేస్తూ ఇంటర్ స్థాయిలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో సమాజంలో ఒక ఉన్నత స్థానంలో నిలుస్తారని, అందుకు కృషి చేయాలని చెప్పారు .ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలకు డిక్షనరీ లను పంపిణీ చేశారు. కళాశాలలో ఖాళీ స్థలంలో విద్యార్థినిలు ఉదయం, సాయంత్రం వేలల్లో చదువుకునేందుకు, వేచి ఉండేందుకు గాను షెడ్ నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి తో పాటు ,అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

# స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు అలీప్ ఆధ్వర్యంలో శిక్షణ

పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే అలీఫ్ లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి




**నల్గొండ టౌన్ జూన్ 20, ప్రభాతవార్త:** స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూని ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన సహాయ ,సహకారాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టిటిడిసి కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త సహకారంతో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి, పరిశ్రమల యూనిట్ ల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని , ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ఒక్కొక్కరుగా కాకుండా, ఒక సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి సంఘాలుగా ఏర్పాటై వివిధ రకాల యూనిట్ల తో పరిశ్రమల ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే రుణాలతో పాటు, వ్యాపార నిర్వహణకు అవసరమైన మెళకువలు, పరిజ్ఞానాన్ని ఆయా సంస్థల ద్వారా అందించడమే కాకుండా పూర్తి సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇదివరకే అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నందున వాటికి మార్కెటింగ్, బ్రాండింగ్ తో పాటు ,ఏ ప్రాంతంలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం వస్తుందో, లాభసాటిగా ఉంటుందో అన్న విషయాలను అలీప్ సంస్థ తో పాటు, వివిధ రకాల కంపెనీల సహకారాన్ని తీసుకొని వారికి తోడ్పాటును అందించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిద్వారా మహిళలే సొంతంగా ఒక కంపెనీని ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగవచ్చని ఆమె సూచించారు. అందువల్ల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన వ్యాపారాలు, యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి , ఏపీ డి శ్రవణ్ కుమార్ ,అలీప్ సంస్థ సెక్రటరీ పద్మజ , కమిటీ సభ్యురాలు పద్మావతి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మీ ప్రియ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

మౌలిక సదుపాయాలు కల్పించాలి

సిపిఎం పాఠశాలల సర్వే

**నల్గొండ టౌన్ జూన్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం డిమాండ్ చేశారు శుక్రవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేశరాజు పల్లి, డైట్ పాఠశాల, దేవరకొండ రోడ్డు బాలుర, రాష్ట్రపతి రోడ్డు బాలికల, బొట్టుగూడ, జేబిఎస్, మాల్ బౌలి పాఠశాలలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన తర్వాత పథకాల పేరు మార్చి నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్స్ వంటశాలలు ఇతర మౌలిక సదుపాయాలు మధ్యంతరంగా ఆగిపోయినాయని అన్నారు. గత ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం ద్వారా కేశరాజు పల్లి పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం ప్రారంభించి మధ్యంతరంగా ఆపివేయడం జరిగిందని అన్నారు. డైట్ పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులు ఉండగా అటెండర్లు గాని జూనియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఫ్యాకల్టీస్ ఎలాంటి బోధ నేతర సిబ్బంది లేకపోవడం ద్వారా విద్యార్థులకు సరైన సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ సైకిల్ షెడ్ నిర్మాణం చేయాలని దేవరకొండ రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ తెలుగు పండిట్ ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని తక్షణం అక్కడ డిప్యూటేషన్ పద్ధతి ద్వారానైనా నియమించాలని కోరారు అకాడమిక్ సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వాలు నిరక్ష్యంగా వివరించాయని అన్నారు దేవరకొండోడు బాలల పాఠశాలకి అదునంగా నాలుగు తరగతి గదులు నిర్మించాలని ఉన్నత పాఠశాలకుల ప్రధానమైనటువంటి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఖాళీ పోస్టు ఉండడం దురదృష్టకరమని వెంటనే గెజిటెడ్ ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి రోడ్డు బాలికల పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఉన్నప్పటికీ ఎలాంటి పరికరాలు లేవని అన్నారు. ఉన్నత పాఠశాలల స్థాయిలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫ్యాకల్టీలు నియమించాలని నైట్ వాచ్మెన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు పేద మధ్యతరగతి విద్యార్థులు వస్తున్న ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు వారానికి మూడు కోడిగుడ్లు అందిస్తున్నారని మధ్యాహ్న భోజనం కార్మికులకు బిల్లులు పెండింగ్ ఉన్నాయని వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం విద్యార్థులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కోట్ల అశోక్ రెడ్డి గుండాల నరేష్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఉదయానిత్య భవన్లో లాటరీ ద్వారా ఎంపిక

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శశికళ




**నల్గొండ కలెక్టరేట్ జూన్ 20, ప్రభాతవార్త:** 202526 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించుటకు గాను జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థులను 1వ తరగతి యందు మొత్తం ( 134) మరియు 5వ తరగతి నందు (137) మంది విద్యార్థిని మరియు విద్యార్థులను నల్గొండ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు బి. శశికళ అధ్యక్షతన లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ అధికారి చత్రు నాయక్, ప్రాజెక్టు డైరెక్టర్, గృహ నిర్మాణ సంస్థ ఎస్.పి. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి బిక్షపతి, జోనల్ కోఆర్డినేటర్ (గిబిలీ జూళిలీ) ఎస్ విద్యా రాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, దళిత సంఘం నాయకులు, రీజుశిలీ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా అవకతవకలకు చెక్

నిడమనూరు ప్రభాతవార్త జూన్ 20




నిడమనూరు,బంకాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. చివరి రోజైన భూ సమస్యలు సరి చేసుకునేందుకు రైతులు తమ దరఖాస్తులు పెట్టుకునేందుకు రైతు వేదిక వద్దకు వచ్చి ప్రశాంతంగా తమ దరఖాస్తులను రెవిన్యూ సిబ్బందికి సహకరిస్తూ బంకాపురం, నిడమనూరు గ్రామాలలో 296 మంది భూభారతి చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. నిడమనూరు రైతు వేదిక లో రెవిన్యూ సదస్సులో శుక్రవారం మండల తాసిల్దార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అవకతవకలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య, ఉన్నం చిన్న వీరయ్య, కుంచెం సతీష్, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లుఉన్నం, సత్యనారాయణ,ఆర్. ఐ, రాజిరెడ్డి, సందీప్, మల్లికార్జున్, రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవూర ఎస్సైగా వై .ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

పెద్దవూర జూన్ 20 ప్రభాతవార్త



పెద్దవూర నూతన ఎస్సైగా వై ప్రసాద్ శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు గతంలో త్రిపురారం ఎస్సైగా పనిచేసే బదిలీపై పెద్ద వరకు వచ్చారు ఇక్కడ పనిచేసిన ఎస్సై వీరబాబు వి ఆర్ కి అటాచ్ చేశారు

## పార్టీకి తీరని లోటు

నడిగూడెం, జూన్ 20, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పాచిన కొండయ్య మృతి పార్టీకి తీరని లోటని బిజెపి నాయకులు అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, కోదాడ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కనగాల నారాయణ, నాయకులు వెంకటేష్ యాదవ్, గురువయ్య, గోపాల్ రెడ్డి లు కొండయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించారు. పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేశారన్నారు. పార్టీ సమర్థవంతమైన నాయకుడిని కోల్పోయిందన్నారు.

## ఘనంగా ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు




చిలుకూరు జూన్ 20 ప్రభాతవార్త

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన అనంతరం కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు ఇటువంటి జన్మదిన మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ఒచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సొందుమియా పొందూరి రమేష్ అలస కాని వెంకటయ్య కొండ నరేష్ దొంతగాని నరసింహారావు కూడా వెంకటేశ్వర్లు నెల్లూరు నాగేశ్వరరావు నూక పొంగు మణికంఠ వీరభద్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమోళి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## యాదాద్రి ఆలయంలో అమ్మవారికి ఉంజల్ సేవా..

భువనగిరి జూన్ 20 ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో. నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అద్దాల మండపములో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## అసలే సర్వీస్ రోడ్డు లోపం ఆగిన వాహనాలకు జాతీయ రహదారి పార్కింగ్

మునగాల జూన్ 20 ప్రభాతవార్త

అసలే సర్వీస్ రోడ్డు లోపంగా మారి ఆగిన వాహనాలకు జాతీయ రహదారి పార్కింగ్ గా మారిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సర్వీస్ రోడ్ లేక నిత్యం ప్రమాదాలకు గురైతున్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా తరచు వాహనాలు నిలుపుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఇటీవల కాలంలో టిప్పర్ లారీ బారుకేడులను తప్పిస్తున్న క్రమంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై బోల్తాపడటం జరిగింది. మసీద్ కాంప్లెక్స్ ఎదురుగా 200 మీటర్ల మేర సర్వీసు రోడ్డు లోపం ప్రమాదాలకు దారితీస్తున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ జరిగిన రోడ్డు



ప్రమాదాల్లో మృతుల సంఖ్య కూడా ఉందన్నారు. ఇటీవల ఆగిన వాహనాలతో రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు తీరు మార్పు రావడం విశేషం. దీంతో ప్రమాదాలు జరిగిన సమయంలో కంటి చూపు చర్యగా శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. నారాయణ గూడెం రోడ్ లో తాసిల్దార్ కార్యాలయంలో ఉండటంతో నిత్యం మండల ప్రజలు పలు పనులపై వెళ్లి వస్తున్న క్రమంలో సర్వీస్ రోడ్డు లేక జాతీయ రహదారిపైనే వాహనాలకు ఎదురు వస్తు ఉన్న సంఘటనలను చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో మరమ్మత్తుల గురైన లారీ గత వారం రోజులుగా నిలుపుదల చేసినప్పటికీ పట్టించుకోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వలువురు వాపోతున్నారు. లారీ ని చాటుగా చేసుకుని పోలీసులు ప్రమాదాలు జరిగే చోటనే చాటుగా ఫోటోలు తీయడం గమనార్హం. ప్రమాదాలు నివారించాల్సిన పోలీసులే ప్రమాదాల కారకులవుతున్నారని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం

మునగాల జూన్ 20 ప్రభాతవార్త

జులై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ అన్నారు. మండలపరిధిలోని రేపాల,జగన్నాధపురం, గ్రామాలలో శుక్రవారం ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, రాష్ట్రనాయకులు మునగాల మండల ఇంచార్జ్ వడ్డేపల్లి కోటేష్ మాదిగ, మ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మునగాల మండల కో ఇన్చార్జ్ పాతకోట్ల నాగరాజు, మాదిగలు మాట్లాడుతూ జులై 7 న జరిగే



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలని కోరారు.ప్రతిగ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు.మాదిగల కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజంకోసం అంకితం చేసాడని అన్నారు.ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు.మాదిగ జాతికోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషదాయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని, జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలోతెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందన్నారు. అందులో భాగంగా గ్రామ గ్రామాన ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో రేపాల ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు మేరిగ వెంకటేశ్వర్లు,మేరిగ ముత్తయ్య,సోమపంగు రమేష్,లక్ష్మయ్య,జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు వెంపటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిన నియోజకవర్గాలు

నడిగూడెం, జూన్ 20, ప్రభాతవార్త:

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ నీతి నిజాయితీగా అవినీతి లేకుండా 30 సంవత్సరాల నుండి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలే వారి



కుటుంబ సభ్యులుగా భావించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దేనని అన్నారు. నియోజకవర్గంలో మండలాల్లో అన్ని గ్రామాలలో రోడ్లు మౌలిక సదుపాయాలు లకు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి తాగునీరు సాగునీరు రోడ్లు గ్రామాలలో మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు ఇందిరమ్మ గృహాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. గత పాలన లో దోపిడీ బెదిరింపులు రాజకీయాలు చేశారని ఇప్పుడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వచ్చిన తర్వాత కోదాడ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా వ్యాపారాలు ఉద్యోగాలు చేసుకుంటూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నివసిస్తున్నారన్నారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకతీతంగా నిస్వార్థంగా అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ వల్లపు శ్రీను గుండు లింగరాజు నాగరాజు వల్లపు శ్రీను గోపాల్ శ్రీను భూపాల్ శ్రీరామ్ సామాద్ శ్రీకాంత్ నాగభూషణం మౌలానా వీరబాబు మురళి రాము దినేష్ విజయ్ శ్రీను సాయిలు రామాచారి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశం వైపు.. రైతు అన్న చూపువర్షాలు లేక ఎండిపోతున్న పత్తి మొలకల





ఆలేరు జూన్ 20 ప్రభాతవార్త

గత 20 రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతులు తొందరపడి వేసిన పత్తి, మొక్కజొన్న వేశారు. 20 రోజుల నుండి వర్షాలు లేక బావులలో నీరు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటనలు ఆలేరు మండలం లో నెలకొంది. మృగశిర కార్తె రోజు కురిసిన వర్షం దుక్కులు నానాయని రైతులు తొందరపడి వేల రూపా యలు వెచ్చించి పత్తి, మొక్కజొన్న, వేశారు. గత 20 రోజుల నుండి వర్షాలు లేక పంట చేన్లు ఎండిపోతున్నాయని రైతులకు తీరని నష్టం ఆదిలోనే ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృగశిర కార్తీలో వర్షాలు పడతా యనే నమ్మకంతో పత్తి మొక్కజొన్న, కంది వేస్తే వర్షం కురువకపోవడంతో రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.ఆలేరు మండలంలో ఇప్పటివరకు 3700 ఎకరాలలో హెక్టార్లలో , కంది 100 ఎకరాలలో ఇప్పటివరకు పంటలు వేశారు. పత్తి పంటకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని మూలంగా పత్తి గింజల బస్తా ఒక్కంటికి 900 నుండి 1250 రూపాయలు హెచ్చించి పత్తి కొనుగోలు చేసినట్లు, పత్తి పంటలకు నీరు అందని పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిపత్తి, మొక్కజొన్న, కంది పంటకే నీరందక వేలాది ఎకరాలలో వేసిన పంట ఎండిపోతుంద ని ఆలేరు మండలం బహదూర్ పేట,ఆలేరు, శారజీపేట,కొలనుపాక,తదితర గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటకు కలుపు తీసి గుంటుక కొట్టినట్లు తెలిపారు. ఒక వర్షం పడితే పత్తి, ఏపుగా పెరిగే పరిస్థితి ఉందన్నారు. వర్షాలు లేక ఎండిపోతుందని, పత్తి పంట ఆకులు ఎర్రబారి రాలిపోయి పరిస్థితి నెలకొందని రైతులు వివరించారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా పడకుంటే పత్తి, పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టు బడి మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిట్ట పంటలే పరిస్థితి ఈ విధంగా ఉంటే వరి పంటలు ఏ విధంగా ఉంటాయో అని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.దీంతో వర్షాల కోసం ఆకాశం వైపు దిగాలిగా చూడడం తప్ప చేసే పరిస్థితి ఏమి లేదని రైతులు అంటున్నారు. వర్షాలు లేక వ్యవసాయ పనులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండవలసిన పరిస్థితి నెలకొందని పలువురు మహిళా కూలీలు సైతం విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం

## -సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

*మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలం 9వ మండల మహాసభ జమ్మల కోటయ్య అధ్యత వహించాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమ సమాజం స్థాపన కోసం సిపిఐ పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తూ సిపిఐ పార్టీ ముందుకు సాగుతుందన్నారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఈ దేశంలో ఉన్న సంపదను కట్టబెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలనువెంటనే అమలు చేయాలన్నారు. భూ భారతిలో గిరిజనులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి వారికి



భేషరతుగా పట్టాలివ్వాలన్నారు. స్థానిక ఫ్యాక్టరీలో స్థానికేలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, మండల కార్యదర్శి దీరావత్ లింగానాయ్, అంజన్నపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, డి.శాంతి, పోలేపల్లి ఉదయ్, బుజ్జి లింగానాయక్, మమత, లక్ష్మయ్య, రవి, అన్నపూర్ణ,నిర్మల, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త*



పేద గిరిజన విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థిక సాయం అందించి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)మానవత్వం చాటుకున్నారు. పేదరికంతో చదువు మానుకున్న బాలిక పరిస్థితిని సూర్యాపేట జిల్లాకు చెందిన వికలాంగుడైన అమె మేన మామ ధరావత్ రవినాయక్ మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) దృష్టికి తీసుకరాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అమెకు అర్థికసాయం అందజేశారు.ఎమ్మెల్యే సత్వర చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్‌దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, సిద్దూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల స్వరతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

*మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుడిపాటి కోటయ్యయాదవ్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డిఈఓ బొల్లారం బిక్షపతిఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూపాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం తోటి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తానని, విద్యార్థుల అభివృద్దిని నిరంతరం ఉపాధ్యాయులు కాంక్షిస్తారని ఉపాధ్యాయులందరి సహకారంతో విద్యార్థుల స్వరతోము ఖాభివృద్ధికి, పాఠశాల అభివృద్దికి కృషి చేస్తానన్నారు. కోటయ్యయాదవ్‌ను ఉపాధ్యాయ బృందం యడవెల్లి దామోదర్‌రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మిషన్ వాత్సల్య పథకం పై అవగహన కార్యక్రమం

*మాడుగులపల్లి, జూన్ 20ప్రభాత వార్త*



మండలం లోని,దామచర్ల ప్రాజెక్టు పరిధిలో గల కుక్కడం కస్తూర్బా పాఠశాల నందు కిశోర బాలికలకు మిషన్ వాత్సల్య పథకంలోభాగంగాపాఠశాల విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థినీలకు, వ్యక్తి గత పరిశుభ్రత పై, లైంగిక వేదింపుల గురించి, బాలికల అక్రమ రవాణ, విద్యార్థులకు విద్య పట్ల ఉండాల్సిన శ్రద్ధ, ఆసక్తుల పై అవగాహన కల్పించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ నాగమణి తెలిపారు .కార్యక్రమం లో వారి వెంట అంగన్వాడీ 2 సూపర్వైజర్ పరిమి, రజిని,చంద్రకళ, హెల్త్ సూపర్వైజర్ శాంతా ఏ ఎన్ ఎమ్ జాన్సీ, ఆశ కవిత కిషోర బాలికలు తదితరులున్నారు.

## స్వయం సహాయక సంఘాల పటిష్టతకు కృషి చేయాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మహిళల స్వయం సమృద్ధి, స్వయం ఉపాధి జీవనోపాదుల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పలు పథకా లను సద్వినియోగం చేసుకొని సంఘాల పటిష్టతకు కృషి చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సె ర్ప్) సి ఆర్ పి ఎం. తిరుమల అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన నూతన గ్రామ సంఘం గ్రామపదాధికారుల శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్ల కోసం జరిగే గ్రామ సంఘాల నాయకత్వ మార్పులో భాగంగా ఇటీవల మండలంలోని 54 గ్రామ సంఘాలకు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల స్వయంసమృద్ధికి బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సిఐఫ్ తదితర రుణాలు ను పొందటం వాటిని సక్రమంగా చెల్లించడంలో గ్రామ సంఘాలు విధిగా ప్రతినెల స్వయం సహాయక సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు అక్షరాస్యత తదితర సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములై సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి సుమతి, ఏ పి ఎం ఎస్ అశోక్ కుమార్, మండల సమైక్య అధ్యక్ష,కార్యదర్శులు గండమల్ల నాగలక్ష్మి , ధనవత్ పద్మ, కోశాధికారి మర్రి నాగలక్ష్మి , సీసీలు దేవ్ సింగ్, హేమనాయక్, మురళి తదితరులున్నారు.

## విద్యార్థినిలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



*త్రిపురారం. ప్రభాత వార్త:*

వయసు రీత్యా తమకు కావలసిన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన, పౌష్టికాహారాన్ని తీసుకొని శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదలపై దృష్టి సారించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోపిశెట్టి మల్లేశ్వరి, వెంకటమ్మ, విజయలక్ష్మి లు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో వైద్యారోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థినిలు రక్తహీనత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నియంత్రణ, వ్యక్తిగత మానసిక ఆరోగ్య వికాసానికి యోగ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం విద్యార్థులకు పాఠశాలలో అందించే యోగ ఆసనాలను ప్రదర్శించాలన్నారు. కిశోర బాలికలు తమ శారీరక ఎదుగుదల తో పాటు ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బందికే కమలమ్మ, భవాని, లీలావతి, డిసిపిఓ రమణి

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వాముల వార్షికోత్సవం

### -ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చింతరెడ్డి ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల యాద్గార్‌పల్లి గ్రామంలోని శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయ అష్టమ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలుశుక్రవారం శాస్త్రోక్తంగా ఘనంగా జరిగాయి. రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో జరిగిన పూజలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు పాల్గొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటదిగుబడి పెరిగి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసికే ప్రసాద్, అంగోతు హాతీరాంనాయక్,పాదూరి సంజీవరెడ్డి, కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, అలగడప పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, జెట్టి లింగయ్యయాదవ్, కొనకంటి శేఖర్‌రావు, ఈశ్వర్‌నాయక్, రవీందర్, మాజీ సర్పంచ్ దొండ రామజుయాదవ్, తలకొప్పుల సైదులు, దుగ్యాల శ్రీనివాస్, చెన్నబోయిన వీరయ్యముదిరాజ్, మేకల రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో మెరుగైన ప్రజల జీవన ప్రమాణాలు: శ్రీలత రెడ్డి

*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగైనట్లు జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి. బిజెపి నియోజకవర్గ సంకల్ప సభ ఇన్ చార్జ్ సాదినేని శ్రీనివాస్ లు అన్నారు, స్థానిక బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సంకల్ప సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందిస్తుండడంతో ప్రధాని మోదీ సామాన్యులపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు,బిజెపి పాలనలో దేశం అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలైన స్వచ్ఛ భారత్, పీఎం



కిసాన్, ఉజ్వాలా యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచిందన్నారు దేశ భద్రత బలోపేతం చేయబడిందని, ఆర్థిక వ్యవస్థ స్థిరత సాధించిందని, అంతర్జాతీయంగా భారత్ గౌరవ స్థానం సంపాదించిందని గుర్తు చేశారు. పుల్వామా దాడికి స్పందనగా చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ చర్యల తో దేశ శక్తిని ప్రపంచానికి చూపించాయని పేర్కొన్నారు,పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కార్యాచరణ వేగవంతం చేయాలని, యువతను పార్టీలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరికి చేరవేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశానికి మండల పట్టణ బిజెపి అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ కొణతం నాగిరెడ్డి. సంకల్ప సభ ఇంచార్జ్ లు విజయ భాస్కర్ రెడ్డి నర్సింగ్ అంజయ్యబీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, కాంపెల్లి నారాయణ రెడ్డి. కాలం నాగమణి,ప్రభారీలు బాల, వెంకటేశ్వర్లు, శోభ రెడ్డి,తాళ్ల.నరేందర్, నరేందర్, కిషోర్, మధు, దేవిరెడ్డి నరేందర్ రెడ్డి పల్లెపంగ వీరబాబు, దిద్దికుంట్ల విజయ రెడ్డి, అంబటి నాగేశ్వరరావు, గొడ్డెటి పవన్, కొప్పుల రాంరెడ్డి, జగతయ్య, హిందూజ, జగదీశ్, పర్సనబోయిన సత్యం లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు మొక్కలు బహుమతిగా ఇవ్వడం పిల్లల ప్రేమకు నిదర్శనం

*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*

కనిపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతగా విద్యార్థులు మొక్కలు బహుమతిగా ఇవ్వడం వారి ప్రేమకు నిదర్శనమని నేరేడుచర్ల మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అన్నారు, శుక్రవారంపీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్ల లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సహకారంతో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్లాంట్స్ గివింగ్ డే" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు మొక్కలు బహుమతిగా ఇవ్వడం ద్వారా పర్యావరణ



పరిరక్షణకై భావితరం బాధ్యత వహించాలని అన్నారు మాజీ సర్పంచ్,దాత కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లికి పండ్లు ఇచ్చే మొక్క తండ్రికి నీడ ఇచ్చే మొక్క నాటి బహుమతిగా ఇవ్వడం అనేది తల్లిదండ్రుల ఎడల ప్రేమను కనబరచడం మాత్రమే కాదు, ప్రకృతిని కాపాడే ఒక మంచి లక్షణంగా పేర్కొన్నారు, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల "ఎర్త్ లీడర్" విద్యార్థి. ఉపాధ్యాయుడు పాఠశాలలో నాటిన మొక్క ఫోటోలు వీడియో తీసి వారు మొక్కను ఎవరికోసం నాటారో వివరించడం ఉపాధ్యాయులు విద్యార్థులతో చర్చ నిర్వహించాలని ప్లాంట్స్ గివింగ్ డే ని ప్రకృతితో మమేకమయ్యే ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భూ భారతీ దరఖాస్తులు కు మరో మూడు రోజులు పెంచాలి

*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల నిర్వహించినభూ భారతి సదస్సులలో దరఖాస్తులు చేసుకొని రైతులకు మరో మూడు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాడు కోరారు, ఆయన శుక్రవారం భూ భారతి సదస్సులో పాల్గొలేకపోయిన నిరుపేద రైతుల, వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని వినతిపత్రం



అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూభారతి సదస్సులు నిర్వహించినప్పటికీ ఆరోగ్య కారణాలవల్ల ఇతర కారణాల వల్ల దరఖాస్తు చేసు కోలేకపోయిన వివిధ గ్రామాల్లోని రైతులకు మరొక మూడు రోజుల గడువు పెంచి అందరి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. సమయానికి గ్రామాల్లో లేకపోవడం, వల్ల మాత్రమే దరఖాస్తు చేసుకోలేకపోయారని కావాలని ఏ రైతు కూడా నిరక్ష ్యం చేయడని అధికారులు గుర్తించాలని అందువల్ల గ్రామాల్లో మిగిలిపోయిన రైతాంగానికి మరొక అవకాశం కల్పించాలని కోరిన వెంటనే సంబంధిత పై అధికారులతో స్థానిక తహసిల్దార్ సంప్రదించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మంద సైదమ్మ బొల్లెద్దు శైలజ మహమ్మద్ ఖాసిం కే శంకర్ బొలిశెట్టి నాగయ్య బొలిశెట్టి రమేష్ దుద్దూరి సైదమ్మ రేఖ లలిత దండగల బుజ్జమ్మ కట్కూరు జానకి రాములు మాలోతు సైదా మాలోతులక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత లేకుండా కల్మలచెరువు రోడ్డు నిర్మాణం


*గరిడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :*

గరిడేపల్లి నుంచి అలింగాపూర్ గ్రామం వరకు నిర్మించిన రోడ్డు నెల రోజుల్లోనే పగుళ్లు వచ్చి డాంబర్ లేచిపోతుందని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కల్మలచెరువు అలింగాపూర్ రహదారిని నిర్మించారని ఆరోపించారు. 8 ఇంచులు మెటల్ రోడ్డు వేయాల్సి ఉండగా నాలుగించులు మాత్రమే వేశారని, రెండించులు తార్ రోడ్డు వేయాల్సి ఉండగా ఒక ఇంచు మాత్రమే వేశారని ఆయన తెలిపారు. రహదారిని కోట్ల రూపాయల వెచ్చించి ప్రభుత్వం రహదారుల నిర్మాణం చేపడుతుంటే కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై నాసిరకంగా రోడ్డు నిర్మాణానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ రోడ్డు నిర్మాణంలో అంతా అవకతవకలు చోటుచేసుకున్నాయని అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని తెలిపారు. నిర్మించిన నెల రోజులకే అక్కడక్కడ తారు లేచిపోతుందంటే పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందని,నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నిర్మించిన రోడ్డుపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. . నిబంధనలకు విరుద్ధంగా రహదారిని నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ రోడ్డు నిర్మాణం పై ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## మంత్రి చొరవతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

*గరిడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :*

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో కీతవారిగూడెం గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారమయిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గూడెంలో శుక్రవారం 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఆయన ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ° మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను అధిగమించి అవకాశం కలిగిందని తెలిపారు. ఉత్తంకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం పట్లహర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముత్తినేని సుబ్బయ్య, షేక్ చాంద్ మియా, షేక్ మీరా, కృష్ణమూర్తి, సైదులు, కోటేశ్వరరావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, అంజయ్య, శ్రీను, బక్కయ్య మదార్, చింతకాయల సైదులు, వెంకయ్య, వెంకన్న, సురేష్, సోమయ్య, నవీన్, రవి, బక్కయ్య, వెంకటి, సుధాకర్, వెంకటేశ్వర్లు, నరసయ్య, షేక్ కాజా, జానీ, లింగస్వామి, చంద్రయ్య, సాంబశివరావు, శ్రీను, విద్యుత్ శాఖకు చెందిన అసిస్టెంట్ లైన్మెన్ వెంకయ్య, పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*

రాష్ట్రభారీ నీటిపారుదల. పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఆధ్వర్యంలో స్థానికకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల. పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి. నూకల సందీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి . మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితసైదిరెడ్డిమార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ కత్తి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంచెట్ల రమేష్ బాబు మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు జంగిలి వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు మాజీ కౌన్సిలర్ రణపంగు నాగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం చిన్న సీతారామరెడ్డి రమావత్ పాండు నాయక్ కొణతం రాంరెడ్డి నూకల వెంకట్ రెడ్డి కొణతం నర్సిరెడ్డి తోట శ్రీనివాస్ సంకలమద్ది లీలా మనిషా రెడ్డి భార్గవ్ సైదులు వీరబాబు గంట సైదులు మచ్చ రవి కార్తీక్ వెంకన్న శ్రీకాంత్ సుక్కి గుంటూరు శీను మాలాద్రి చౌదరి వెంకట సైదులు కొండ రాము వెంకటరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కంపోస్ట్ యూనిట్ తయారీ



*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంపోస్ట్ యూనిట్ ను తయారు చేశారు,100 ప్రణాళిక లో భాగంగా శుక్రవారం19వ రోజు స్థానిక 12, 13వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసిఎరువు విధానం, డెంగ్యూ .మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు ,నిరుపేద మహిళలను గుర్తించి సమ భావనసంఘాల ఏర్పాటువీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు లు సర్వే నిర్వహించారు, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే ని క్లోరిన్ టెస్టులు చేశారు, స్థానిక ప్రధాన కూడలి నందు పబ్లిక్ టాయిలెట్ ను పరిశీలించి సమస్యలు తెలుసుకొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు, ఈకార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు

# పేదోడి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ఆలేరు జూన్ 20 ప్రభాతవార్త

పేదోడికి ఉచిత వైద్యము ,ఇల్లు, రైతన్నకు రుణమాఫీ ,రైతు భరోసా అందించాలని లక్ష్యంతో ప్రజా పాలనలో రేవంత్ సర్కార్ పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణం లో వై ఎస్ ఎన్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చుకుంటూ ప్రజా పాలనలో ముందుకు సాగుతున్నామని, ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ సర్కారు అని కొనియాడారు. ఏ గ్రామాలు చూసిన సొంతింటి కల నెరవేరింది అనడంతో పండగ వాతావరణం కనిపిస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గం 3500/ అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందజేశామని, రెండో విడత కూడా 3,500 ఇస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ప్రజా పాలనలో చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లు జనగాం ఉపేందర్



రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు ఆడెం సంజీవ రెడ్డి,ఏ ఎం సీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, కళ్ళ నర్సింహులు, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జహంగీర్, విక్రమ్, అజయ్, పల్లె రమేష్, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



# మృతుల కుటుంబాలకు కేదారి గౌడ్ సాయం



రాజాపేట, జూన్ 20 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో మృతుల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్ శుక్రవారం సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజాపేట గ్రామం కొత్త కాలనీలో మరణించిన నల్ల జయమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయగా ఈ కార్యక్రమం లో మిత్రులు మహేందర్ గౌడ్ భిక్షపతి,సిరిపంగ నర్సింహులు, ప్రవీణ్,సత్తయ్య, రాజు, నాని, కొత్త కనకయ్య, గొల్లెన స్వామి, అవినాష్,చింటూ,విజయ్,సాయి మనోజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన మహమ్మద్ మెహబూబీ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు భాయబెల్లి, మహేందర్ గౌడ్, కొత్తకనకయ్య ,ఆంజనేయులు,వీరస్వామి,నాని,కర్ణాకర్,మహేష్,చింటు,

# ఆదర్శం ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసిన సత్యనారాయణ

చింతలపాలెం( ప్రభాత వార్త) జూన్ 20 :



తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నామని గొప్పగా చెప్పుకునే తల్లి దండ్రులు ఈ ఉపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకోవాలి. మండలంలోని తమ్మవరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణ తను విద్యా బోధన చేస్తున్న పాఠశాలలో తన కుమార్తె కీర్తనను శుక్రవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ , ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా బాలు నాయక్ ఆధ్వర్యంలో అడ్మిషన్ చేసి తోటి ఉపాధ్యాయ సిబ్బందికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుడు సత్యనారాయణ ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచుటకు తన కుమార్తెను ఈ పాఠశాలలో చేర్పించడం జరిగిందని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థికంగా నష్టపోతున్న తల్లిదండులకు ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న అన్ని రకాల మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా బోధనను స్ఫూర్తిగా తీసుకొని, తన కుమార్తెను అడ్మిషన్ చేయించాను అని తెలిపారు . ఉపాధ్యాయుడు సత్యనారాయణ ను అందరూ అభినందించారు. తాను విద్యా బోధన చేస్తున్న పాఠశాల మారు మూల ప్రాంతం అయినప్పటికీ ప్రభుత్వ బడిలో చదివించడం కొరకు సిద్ధపడటంతో తోటి ఉపాధ్యాయులకు సత్యనారాయణ ఆదర్శంగా నిలిచాడు..

# నిరుపేదల సొంతింటి కల సాకారం



ఆలేరు జూన్ 20 ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ 7 వ వార్డు లబ్ధిదారులు చెక్క నవ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ విజయ్ కుమార్, కందగట్ల నరేందర్, సుధగాని విజయసాగర్, దూడల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు,ఎరువుల దుకాణాల తనిఖీ..

. రాజాపేట, జూన్ 20 ప్రభాతవార్త



రాజాపేటలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఏడిఏ పద్మావతి విజిలెన్స్ బృందం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయి దుర్గ అగ్రో ఏజెన్సీలో అమ్మకాల వివరాలు సక్రమంగా లేనందున 15 రోజులు అమ్మకాలు నిలిపివేసినట్లు తెలిపారు. వరి పత్తి విత్తనాల బ్యాగుల నిల్వ స్టాక్ రిజిస్టర్ లో తేడా ఉన్నందున ఈ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన రైతుల వివరాలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, ధరలు, స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీలలో రాజాపేట ఏవో పద్మజ, మోత్కూరు, ఆత్మకూరు వ్యవసాయ అధికారులు కీర్తి, పూజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు పాటించని దుకాణాలపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదవుతాయని ఏడిఏ పద్మజ హెచ్చరించారు.

# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలి



ఆలేరు జూన్ 20 ప్రభాతవార్త

ఉన్నత ప్రమాణాలతో, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారాం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా మాట్లాడారు. ఆలేరు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో చేసిన కృషిని ప్రజలందరూ గుర్తించాలన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు ఈకళాశాలలో ఉన్నారని, కళాశాలలో సౌకర్యాలు మెరుగు పర్చాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఈవిషయాన్ని గుర్తించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకొని, భవిషత్ కూడా కళాశాల మనుగుడ సాగించేదుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కళాశాలల్లో చేరేందుకు ఆన్లైన్ ప్రవేశాలకు జూన్ 25 తేది వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ ఉపాది అవకాశాల కొరకు శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నాయన్నారు ఈ కళాశాలలో దోస్త్ కోఆర్డినేటర్ , అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని 273 క్వింటాళ్ల వరి విత్తనాల సీజ్

నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి అనుమతులు లేని 273 క్వింటాళ్ల వరి విత్తనాలను పోలీస్. వ్యవసాయ అధికారులు సీజ్ చేశారు, వివరాల ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన షేక్ జలీల్ రెండు రేకుల షెడ్డుల లో అనుమతులు లేని వరి విత్తనాలు 40 కిలోల బస్తాలు 420, 70 కిలోల బస్తాలు 150 మొత్తం 570 బస్తాలలో 273 క్వింటాళ్ల వరి విత్తనాలను నిల్వ ఉంచి 40 కిలోల బ్యాగు 2000 రూపాయలకు అమ్మకానికి సిద్ధంగా ఉంచగా సమాచారం మేరకు హుజూర్ నగర్ సిఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్, మండల వ్యవసాయ అధికారి జావేదులు తనిఖీ చేయగా అమ్మకానికి నిలువ ఉంచిన విత్తనాలను సీజ్ చేశారు, ఎస్ ఐ రవీందర్ మాట్లాడుతూ లైసెన్సు పొందిన డీలర్ల కన్నా 50!! తక్కువ ధరతో నాణ్యత ప్రమాణాలు లేని విత్తనాలు అమ్ముతున్న షేక్ జలీల్ పై నిత్యవసరాల నియంత్రణ చట్టం, చీటింగ్, లైసెన్స్ లేకుండా విత్తనాల అమ్ముతున్నట్లు కేసు నమోదు చేసి పరీక్షల నిమిత్తం విత్తనాలను ల్యాబ్ పంపుతున్నట్లు, నిందితుడు పరారీ లో ఉన్నట్లు పేర్కొన్నారు

# గో మహాక్షేత్రం నుండి రాజపేట మండలానికి 15 గోవులు పంపిణీ

రాజాపేట జూన్ 20 ప్రభాతవార్త

మండలానికి గో మహా క్షేత్రం నుండి యుగ తులసి గోరక్షణ సంరక్షణ సంస్థ సభ్యులు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం 15 గోవులను రైతులకు అందజేశారు. రైతులు కృతజ్ఞతలు చెప్పారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ,జూన్ 20 ప్రభాత వార్త

తుర్కపల్లి చెందిన బండారి చంద్రమోళి ఇటీవల మృతి చెందడంతో ఆయనతో చదువుకున్న 1987 88 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ మెంట్స్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 14 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుగుల రమణ, పత్తిపాటి రమణకర్, చిక్క రాజు, తోట నాగేశ్వర్, జైని రాజేశ్వర్, కుక్కుటం వెంకటేశం, గుజ్జ మనోహర్, జిల్లా శ్రీనివాస్, కొక్కొండ నరేందర్ ,ఎండి ముస్తఫా, ఎండి ఇబ్రహీం ,నీలం రవీందర్, సింగం వెంకటేశం, పసునూరి విజయ్ కుమార్, పలుగుల అమరేందర్, బాలమణి ,శోభారాణి, పద్మ, అన్నపూర్ణ ,ఎండి మహిభూషణ్ బండారి యాదగిరి, అశోక్ పాల్గొన్నారు



# ఉపాధ్యాయులకు సత్కారం

చిలుకూరు జూన్ 20 ప్రభాతవార్త

మండలంలోని జెర్రీ పోతుల గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా మరియు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిలిశెట్టి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు అంకటి మల్లేశ్వరరావు సురేష్ గోపిరెడ్డి శైలజ పుల్లారావు ఈశ్వరి లను అయోష ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమాన్



ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గుండు సుజాత గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వర్లు విలాస కవి నిర్మల కోటయ్య నాగుల పాపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రావడం లేదు

## అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం

*తుంగతుర్తి, జూన్ 20. (ప్రభాతవార్త):*

నాలుగు పర్యాయాలుగా రైతు భరోసా తమకు రావడంలేదని తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన గుడిపూడి ఆగారావ్, శంకరమంచి రవీందర్ శర్మలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణకు వినతి పత్రం సమర్పించి అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శివారులో గల తమ వ్యవసాయ భూములకు గతంలో యధావిధిగా రైతు భరోసా అందిందని గడచిన నాలుగు పర్యాయాలుగా రైతు భరోసా ఆగిపోయిందని తెలిపారు ఇదే విషయంపై స్థానిక తహసీల్ కార్యాలయంలో తమ కు రైతు భరోసా రావడం లేదని విషయంపై దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ విచారణ జరిపి తమ వద్ద రెవెన్యూ రికార్డులు సక్రమంగానే ఉన్నాయని తెలిపినట్లు వారన్నారు ఇదే విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం దరఖాస్తు చేసుకున్న ఫలితం శూన్యంగానే మిగిలిందని తెలిపారు రవీందర్ శర్మ అనే రైతు మాట్లాడుతూ తనకున్నది మూడు ఎకరాల లోపేనని తనకు రైతు



భరోసా రావడం లేదని అన్నారు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సైతం తమకు రైతు భరోసా రావడం లేదని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు కాగా రైతు భరోసా రాకపోగా తమ భూమిలో పండించిన ధాన్యం అమ్ముకోవడానికి సైతం వ్యవసాయ శాఖ కార్యాలయంలో తమ సర్వే నెంబర్లు కనిపించడం లేదని తెలుపుతున్నారని ఇది తమకు అర్థం కావడం లేదని వారు తెలిపారు అధికారులు ఇకనైనా తమకు రైతు భరోసా వచ్చేలా అలాగే పండించిన ధాన్యం అమ్ముకోవడానికి వ్యవసాయ శాఖ లో రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు

*సూర్యాపేట టౌన్, జూన్ 20, (ప్రభాతవార్త):*

జిల్లా ప్రజలకు సూర్యాపేట పట్టణ ప్రజలకు యోగా అభిమానులకు 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు. నేడు యోగాకు పండగ. మనము ఇతర పండుగలని ఎలా చేసుకుంటామో యోగ పండుగను కూడా ఇంకా ఎక్కువగా చేసుకోవాలి. ఆ పండుగలు ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తుంది. మరి ఈ పండుగ మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మనకు ఎన్ని పనులు ఉన్నా యోగా కొరకు కొంచము సమయం కేటాయించాలని కోరుకున్నాను. కోట్లు పోసినా ఆరోగ్యాన్ని కాపాడుకోలేం. యోగా వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సంవత్సరానికి ఎన్నో పండుగలు వస్తుంటాయి, ఎన్నో



ఫంక్షన్లు వస్తుంటాయి. కానీ యోగ పండుగ సంవత్సరానికి ఒక రోజు మాత్రమే మర్చిపోవద్దు. మన దేశ ప్రధాని నేడు ఉదయం ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో యోగ డే సందర్భంగా యోగా కార్యక్రమములో పాల్గొంటున్నారు.

# ఒలంపియాడ్ పరీక్షలలో స్టేట్ ర్యాంకులు సాధించిన నాగార్జున విద్యార్థులు

*నూతనకల్, జూన్ 20 (ప్రభాతవార్త):*

.2024 25 విద్యా సంవత్సరంలో మార్చి 16న జిల్లా కేంద్రంలో సెమ్స్ ఒలంపియాడ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలను శుక్రవారం వెల్లడించగా మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు స్టేట్ ఫస్ట్, థర్డ్, ఫోర్త్ ర్యాంకులు సాధించారు. కాగా విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. సైన్స్ రంగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సంకినేని ప్రణీత్ రావు, థర్డ్ ర్యాంకు నోముల శ్రీనిత, ఫిఫ్త్ ర్యాంక్ బాదావత్ సాయి, ఆకుల దీక్షిత లు, జోనల్ సెకండ్ ర్యాంక్ మొహమ్మద్ జైతున్ సిద్రా, ధరిపెల్లి తరుణ్ జైలు, ఇంగ్లీషు విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ పులిగిల్ల భార్గవ్, థర్డ్ ర్యాంక్ పిల్లలమర్రి హారిక, ఫిఫ్త్ ర్యాంక్ తొనుకునూరి శ్రీ వరుణ్, రంగు మహాలక్ష్మి, జోనల్ ఫస్ట్ ర్యాంక్ లింగాల అక్షయ లు, మ్యాథ్స్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వేల్పుల చరణ్, ఫోర్త్ ర్యాంక్ జక్కుల గంగోత్రి,





బోయిని సంజన, కొమరగిరి శివసాయి, ఫిఫ్త్ ర్యాంక్ చామకూర శివకీర్తన, గాజుల జెరూషా లు ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, టిక్కి రామన్న, మొహమ్మద్ మతీన్, ముగుళ్ల వెంకటనారాయణ, రమేష్, వ ఝసూదన్, ఉపేందర్, రాజేశ్వరి, ప్రియాంక, నవ్య, హేమలత, యాస్మీన్, సునీత, ప్రియాంక, పావని, అనూష, శ్రీలత, స్వప్న, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*..మోతె జూన్ 20 (ప్రభాత వార్త)..*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సిరికొండ తదితర గ్రామాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, సామా రామ్ రెడ్డి, బొక్క వీరారెడ్డి, ఎం. చంద్రారెడ్డి, గడ్డం రాంరెడ్డి, బొక్క ఎల్లారెడ్డి, హనుమారెడ్డి, బొద్దు నరసయ్య తదితరులు ఉన్నారు.



# 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271.20 కోట్ల రైతు భరోసా నిధులు జమ..

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

*సూర్యాపేట జూన్ 20 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271. 20 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ తేజస్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి పంట



పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,89,371 మంది రైతులకు నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 నుండి నాలుగు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271.20 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు. రైతులు కొత్త పాస్ బుక్కులు(05.06.2025 రోజు వరకు) వచ్చిన వారు వ్యవసాయ విస్తీర్ణాధికారులను కలిసి సరైన పత్రాలను సమర్పించాలని అన్నారు. వాదుకలో ఉన్న బ్యాంకు అకౌంట్ నెంబర్లను అందించాలని కలెక్టర్ సూచించారు.




# బోరీలను క్లీనింగ్ చేపిస్తున్న సానిటరీ

*తిరుమలగిరి జూన్ 20 (ప్రభాతవార్త):*

తిరుమలగిరి మున్సిపాలిటీలో వందరోజుల ప్రణాళికలో భాగంగా 9 వ వార్డు నందపురంలో గ్రాస్ కటింగ్ మిషన్ తో పిచ్చి మొక్కలను తొలగించుట జరిగింది. 4 వార్డు మల్లీశ్వరి థియేటర్ సమీపంలో డ్రైనేజీ



పైకప్పు విరిగిపోవడంతో శుక్రవారం నాడు మున్సిపాలిటీ సిబ్బందితో డ్రైనేజీ పైకప్పు మరమతు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్లు శోభ, సైదులు, వార్డు ఆఫీసర్లు సోమయ్య, శ్రీను, మన్సూర్, వెంకన్న, అంగన్వాడి టీచర్ స్వప్న, ఆశ వర్కర్ యశోద, వార్డు ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నికల్ కాలేజీని బీటెక్ కాలేజ్ గా మారుస్తాం

*తిరుమలగిరి జూన్ 20 (ప్రభాతవార్త):*



తిరుమలగిరి మండల కేంద్రం లో పాలిటెక్నిక్ కళాశాలను త్వరలో బీటెక్ కాలేజీ గా అప్గ్రేడ్ చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని పాలిటెక్నికల్ కాలేజీని ఆయన పరిశీలించి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య నీరు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులో భాగంగా విద్యకు ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా బీటెక్ కాలేజ్ ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉందని త్వరలోనే ఈ పాలిటెక్నిక్ కాలేజీలో బీటెక్ కాలేజ్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నాడని త్వరలో బీటెక్ గా మార్తామని చెప్పారు దీనికి అధికారులు కాలేజీ సిబ్బంది సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యయ్య మండల విద్యాధికారి ఐ శాంతయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకి సంబంధించి గ్రౌండింగ్ పూర్తి చేయాలి

*జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..*

సూర్యాపేట జూన్ 20 ప్రభాత వార్త: కలెక్టర్ ఛాంబర్ నందు హౌసింగ్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి పునాది నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ , ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశలలో ఎప్పటికప్పుడు ప్రతి వారం హౌసింగ్ ఎ ఈ లు ఫోటో కాప్చర్ చేసి రిపోర్ట్ హౌసింగ్ పి డి కి పంపిస్తే ప్రతి శనివారం రోజు రాష్ట్ర స్థాయి అధికారులకి ఇండ్ల నిర్మాణానికి సంబందించిన చెల్లింపులు కొరకు పంపటం జరుగుతుందని ప్రతి సోమవారం లబ్దిదారుల అకౌంట్ లో అమౌంట్ చెల్లింపులు చేయటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఏమైనా టెక్నికల్ సమస్యలు, లబ్ధిదారుల పేర్లు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లో తప్పులు, ఏమైనా ఉంటే ప్రజలకి ఇబ్బంది కల్పించకుండా అధికారులు సరిచేయాలనీ సూచించారు. ఈ వెబ్ క్స్ సమావేశం లో హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటీ డి ఈ జబ్బార్, హౌసింగ్ ఎ ఈ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# కలెక్టర్ దత్తత విద్యార్థికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 20 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెంకు చెందిన దేవరకొండ భరత్ చంద్రను గత పదో తరగతి వార్షిక ఫలితాల ముందు జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు దత్తత తీసుకున్నాడు. వార్షిక ఫలితాల్లో భరత్‌చంద్ర ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్ విద్య కోసం స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఈ రోజు ప్రవేశం కల్పించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.మాతేశ్వరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మంగ్యా నాయక్, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

# శుక్రవారం విజయ విహార్ లో ఆర్యవైశ్య సంఘం జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం.

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 20.*



నేడు నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం నాగార్జునసాగర్ లోని విజయ విహార్ గెస్ట్ హౌస్ లో నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సమా వేశానికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు మాజీ అధ్యక్షులు జిల్లాలోని 33 మండలాల అధ్యక్షులు పాల్గొననున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆర్యవైశ్యులకు అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అన్ని మండలాలలో సభ్యత్వ సేకరణ పూర్తి చేయాలని. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణం పూర్తి చేయాలని ,తదితర అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గంతో పాటు మాజీ సంఘం నాయకులు ఆర్యవైశ్య సంఘం అన్ని విభాగాల కార్యవర్గ సంఘం నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# తిప్పర్తి ఎస్ఐగా శంకర్ బాధ్యతలు స్వీకరణ

*తిప్పర్తి జూన్ 20 ప్రభాత వార్త*



తిప్పర్తి మండలం నూతన ఎస్సైగా శుక్రవారం వి. శంకర్ బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సాయి ప్రశాంత్ హాలియా కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్సైగా శంకర్ వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రత విషయంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

# హాలియా ఎస్సైగా సాయి ప్రశాంత్ బాధ్యతల స్వీకరణ

*హాలియా ప్రభాతవార్త జూన్ 20*



హాలియా ఎస్ నూతన ఎస్సైగా సాయి ప్రశాంత్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన దేవి రెడ్డి సతీష్ రెడ్డి హాలియా ఎస్సైగా పదోన్నతి పొందారు. సాయి ప్రశాంత్ తిప్పర్తి నుండి హాలియా ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై సాయి ప్రశాంత్ కు స్వాగతం పలికారు.

# ఇబ్రహీంపేటలో ఎన్ ఎస్ పీ భూముల సర్వే

*హాలియా ప్రభాతవార్త జూన్ 20*



అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో శుక్రవారం సర్వే చేపట్టారు. సుదీర్ఘకాలంగా ఈ భూములపై కొనసాగుతున్న సర్వే ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ఎన్ఎస్పి భూములపై గత కొంతకాలంగా సాగుతున్న చర్చకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సర్వే చేపించి ఉత్కంఠకు తెరదించారు. ఇబ్రహీంపేట గ్రామంలో గల సర్వే నంబర్ 15, 16,68 ,72 సర్వే నెంబర్లలో ఉన్న 30.17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. మొత్తం 12 మంది సర్వేయర్లు సర్వేలో పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను సర్వే చేసే సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సర్వేలో హాలియా ఇన్చార్జి తహాల్దార్ రఘు, ఆర్ ఐ నవీన్ కుమార్ పలువురు సర్వేయర్లు పాల్గొన్నారు.

# హాలియా సీఐ గా దేవి రెడ్డి సతీష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

*హాలియా ప్రభాతవార్త జూన్ 20*



హాలియా నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) గా దేవి రెడ్డి సతీష్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జనార్దన్ గౌడ్ ను ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. సతీష్ రెడ్డి గతంలో హాలియా ఎస్సైగా పనిచేసి పదోన్నతి పొంది ఇదే సర్కిల్ లో సిఐ గా బాధ్యతలు స్వీకరించడం విశేషం. ఈ సందర్భంగా హాలియా సర్కిల్ లోని పలువురు ఎస్సైలు సతీష్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# నీటి సంరక్షణ అందరి బాధ్యత

*హాలియా ప్రభాతవార్త జూన్ 20*

భూగర్భ జలాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కేంద్ర జల సంఘం (సెంట్రల్ వాటర్ కమిటీ) నోడల్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా మండలంలోని శ్రీనాథపురం, మారేపల్లి, అన్నారం, ముక్కామల, చల్మారెడ్డి గూడెం, యాచారం, కొత్తపల్లి, కొరివేని గూడెం తదితర గ్రామాల్లో నిర్మించిన భూగర్భ జలాల నిల్వల పెరుగుదల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం ద్వారా మానవాళి జీవనోపాధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ డి బాలకృష్ణ మండల అభివృద్ధి అధికారి సుజాత ఏపీవో ప్రవీణ్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు నరసింహా చారి, సబితా, కాశయ్య, వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# జానారెడ్డి జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ. జూన్ 20 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల సభ్యులు, సిఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కురువృద్ధుడుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలు పొంది, ఆధారా భిమానాలు చురగొన్న జానారెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అదేవిధంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, ప్రజా బంధువు ఉత్తంకుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ల జన్మదిన వేడుకలను వారి అభిమానులు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గాయం ఉపేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు. పగిడి రామలింగ యాదవ్. తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి. 25 వార్డు ఇంచార్జ్ గోదా ల జానకి రామ్ రెడ్డి. పోల గాని వెంకటేష్ గౌడ్. సోషల్ మీడియా కన్వీనర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత 30 సం.రా లుగా చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఎస్సీ, ఎస్టీ, బిసి, అగ్రవర్ణ పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. విద్యా రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక నిత్యం వేలాది మంది ఆర్థిక భారమైనా గత్యంతరం లేక రాజధానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.

# యాదవ సంఘం ప్రతినిధులకు ఘన సత్కారం

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*

రాజకీయంగా యాదవులకు సముచిత స్థానం కల్పించాలని పలువురు యాదవ సంఘం ప్రతినిధులు కోరారు. అఖిల భారత యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన చిలుకల శ్రీనివాస్‌ను, జిల్లా మహాసభ డైరెక్టర్‌గా ఎన్నికైన నల్ల గణేష్ యాదవ్, మండల కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన చినుకని మల్లేశంలను మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు, గంగనబోయిన వెంకటేశం, ఎరసాని సతీష్, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఆవుల ఏసు, మార్గం నర్సింహా, గునమోని లింగస్వామి, ఎర్రగోని మల్లేశం, గజ్జి పాండు, మెండె మల్లేశం, ఎర్రసాని శేఖర్, మార్గం వెంకటేశం తదితరులున్నారు.



# దేశం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ప్రధాని

తిరుమలగిరి జూలై 20 ప్రభాతవార్త.



భారతదేశంలో గత 11 సంవత్సరాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతుందని భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు శుక్రవారం నాడు మండల కేంద్రంలో తిరుమలగిరి క్రాస్ రోడ్ వద్ద మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 81 కోట్లకు పైగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ వచ్చిందని వారు చెప్పారు దేశవ్యాప్తంగా 15 కోట్లకు పైగా కుటుంబాలకు ఇవ్వడం జరిగిందని చెప్పారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రజలకు బీమా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద 70 ఏళ్ళు పైబడిన 55 కోట్లకు పైగా ప్రజలకు ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించినట్లు చెప్పారు దేశవ్యాప్తంగా ముద్ర యోజన పథకం ద్వారా 32 లక్షల కోట్ల విలువైన 52 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేసినట్లు చెప్పారు ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా నాలుగు కోట్ల పైగా గర్భిణీలకు 18,593 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు దేశవ్యాప్తంగా భారత ప్రధాని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వము సాధించిన విజయాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేయనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్ దయాల్ యాదగిరి తిరుమలగిరి రూరల్ మండల అధ్యక్షుడు వేల్పుల బంగారు స్వామి తిరుమలగిరి టౌన్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ రెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు రూపాన్ని వెంకన్న బొల్లు మల్లయ్య వేల్పుల శ్రీనివాస్ వేముల శ్రీశైలం వేముల వీరస్వామి లకావత్ నాగయ్య నీలం లింగయ్య ఇట్టేబోయిన కుమార్ పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం విజ యవంతం చేయాలి.

తిరుమలగిరి జూన్ 20 ప్రభాతవార్త.

నేడు జరిగే జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నాగారం సర్కిల్ సీఐ ఈ. రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఫాతిమా స్కూల్ నందు ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తిరుమలగిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగారం, తిరుమలగిరి అర్వపల్లి ఎస్సైలు. వారి సిబ్బంది పాల్గొంటున్నారు. కావున ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రైవేట్ సంస్థల అధికారులు, ముఖ్య నాయకులు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులు , విద్యార్థులు, యువకులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## మండల అధ్యక్షులుగా ఎస్టీ (లంబాడి) లకు అవకాశం ఇవ్వండి

తిరుమలగిరి జూన్ 20 ప్రభాతవార్త.

లంబాడీ అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడీ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధరావతు రామోజీ నాయక్ అన్నారు . తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎస్టీ లంబాడీలకు అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అంటే లంబాడి లు , లంబాడి అంటే కాంగ్రెస్ పార్టీ అని గట్టినమ్మకం అన్నారు. బంజారాలను ఎస్టీలో చేర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ దేనని, ఎస్టీ లంబాడీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు 52 వేల ఓట్ల భారీ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. మాకు తెలిసిన గత 50 సంవత్సరాల నుండి ఇప్పటివరకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎస్టి లంబాడీల కు ఇవ్వలేదు అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం మొత్తంలో గిరిజన ప్రత్యేక గ్రామపంచాయతీ లు 29, గిరిజన ఉమ్మడి గ్రామపంచాయతీ 27లు నియోజకవర్గంలో మొత్తం ఆవాస తండాలు 105 లు ఉన్నాయి. వీటి మొత్తంలో అత్యధిక గిరిజన గ్రామాలు ఉన్న మండలం తిరుమలగిరి మండ్నలలో గిరిజన ప్రత్యేక గ్రామపంచాయతీ లు 8, గిరిజన ఉమ్మడి గ్రామపంచాయతీ 4, మండలంలో మొత్తం గిరిజన ఆవాస ప్రాంతాలు 28 , గ్రామ పంచాయతీలు ఎక్కువగా ఉన్నాయని అని అన్నారు. ప్రతిసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా గిరిజనులు నిలబడ్డారని అన్నారు. ఇప్పటికైనా తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గంలో వివిధ మండలాల్లో లంబాడి సామాజిక వర్గానికి చెందిన వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవి లేదు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ పెద్దలు లంబాడి సామాజిక వర్గానికి తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

# నీటి వృధా వద్దు.. చెత్త రోడ్డుపై వేయవద్దు

సూర్యాపేట జూన్ 20ప్రభాతవార్త.

: మిషన్ భగీరథ ద్వారా అందుతున్న త్రాగునీటిని సరైనంగా వినియోగించుకోవాలని, రోడ్లపై చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్థానిక 18 వ వార్డు బలరాం తండాలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ డి.ఈ. సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. త్రాగునీటి వృధా జరగకుండా ప్రతి ఇంట్లోని నల్లాలకు మూతలు వేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. తడిపొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని తెలిపారు. చెత్తను రోడ్లపై వేయవద్దని స్పష్టంచేసి, ఈ మేరకు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వీధికుక్కల నుంచి చిన్నపిల్లలను రక్షి ంచాల్సిన అవసరం ఉందని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించి మెడలో బెల్ట్ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా పైప్ ద్వారా తీసిన నీటిపై క్లోరినేషన్ టెస్టింగ్ చేపట్టారు. అలాగే నిరుపేద మహిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు తీసుకున్నారు. చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూపులుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలోత్ కమల చంద్రు నాయక్ ,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డు అధికారి , శివాజీ ,సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత, గుండు నాగరాజు, మహేష్ మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య, నీటి సరఫరా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కర్రె పాండరి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల

భువనగిరి, జూన్ 20 ప్రభాతవార్త.

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో కర్రె పాండరి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## ఘనంగా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను శుక్రరం మిర్యాలగూడ టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో కేక్ కోసి నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ అశయ సాధనకుఏపి సిఎం చంద్రబాబుకు తోడుగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున ఉచిత వైద్య సేవలు బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, చవల వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులుఏచూరి అనంతరాములు, రాష్ట్ర దళిత విభాగం నాయకులు నూకపంగ కాశయ్య, పార్లమెంట్ సాంకేతికల విభాగం నాయకులు రావిరాలనాగేందర్, రూపావత్ రమేష్‌నాయక్, ప్రభాకర్,కాంతాచారి, సజ్జల వెంకట్‌రెడ్డి, గంధం సత్యనారాయణ, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి

మాడుగులపల్లి, జూన్ 20ప్రభాతవార్త



జూన్ 21 న, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్,వర్ధంతి కార్యక్రమన్ని మండల కేంద్రం లోవారి చిత్రపటానికి నివాళులర్పించెందు కు బిఆ ర్ఎస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహిస త్నన్నం దున,మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొ నాలని, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య పిలుపునిచ్చారు.

## త్రిపురారం నూతన ఎస్ఐగా నరేష్.

త్రిపురారం. ప్రభ్లాతవార్త:



త్రిపురారం మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కైగూరి నరేష్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన వై. ప్రసాద్ బదిలీల్లో భాగంగా పెద్దవూర మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో మిర్యాలగూడ షీ టీం ఎస్ఐగా పనిచేస్తున్న నరేష్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణతోపాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ కు తన వంతు గా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు ఘన సన్మానం

భువనగిరి, జూన్ 20 ప్రభాతవార్త :



వికలాంగుల హక్కుల కోసం గత రెండు దశాబ్దాలుగా నిస్వార్థంగా పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పద్మశ్రీ పురస్కారం సందర్భంగా, యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల సంఘాలు ఆయనను ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమం గురువారం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్లో శ్రద్ధాభిమానాలతో నిర్వహించబడింది. మంద కృష్ణ మాదిగ వికలాంగుల ఆత్మగౌరవం, పెన్షన్ పెంపు, హక్కుల కోసం నిర్వహించిన నిరంతర ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం స్పందించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడాన్ని వికలాంగ సంఘాలు చారిత్రాత్మక విజయంగా అభివర్ణించాయి. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ –సన్మాన సభలో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు, వికలాంగులు స్థానిక సంస్థల నుండి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికల్లో పోటీ చేసి, రాజకీయాల్లో తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల సంఘ నాయకులుఅనంతుల ఎల్లారెడ్డి,సింగం కరుణాకర్ ,సింగారం రమేష్,ఎర్ర వీరయ్య,లోడి ధనుంజయ,మచ్చ ఉపేందర్,ఇంజినీర్ పద్మ,కాటేపల్లి రజిత,పాక నాగరాణి తదితరులు.

# సంగం డైరీ సేవలు అద్వితీయం

### మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు.

మిర్యాలగూడ. జూన్ 20 ప్రభాతవార్త:

పాలు, పాల పదార్థాల ఉత్పత్తుల వినియోగంలో గత కొన్ని దశాబ్దాలుగా వినియోగదారుల సేవలు అందుకుంటూ అందరి ఆదరాభిమానాలు పొందిన సంఘం డైరీ సేవలు అద్వితీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డి కాలనీలో తెలంగాణ ఏర్పాటు చేసిన సంఘం డైరీ పాలు పాల పదార్థాలు అవుట్ లెట్ ను మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నమ్మకమైన నాణ్యమైన మెరుగైన సేవలు అందించడంలో సంఘం డైరీ ఎంతో ప్రఖ్యాతిగడిచింద న్నారు. వినియోగదారుల సేవ ప్రాధాన్యతనుస్తూ వ్యాపార దృక్పథాన్ని విడనాడి సామాజిక దృక్పథంతో యాజమాన్యం నడుచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మోసిన్ అలీ,ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్. బాబయ్య, శీను నాయక్, తుమ్మల ఫణి కుమార్. పోలా నాగార్జున. సాంబశివరావు, అవుట్ లెట్ నిర్వాహకులు ఎండి సోయ బ్, సురేష్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, దినేష్. షేహ నాజ్ బేగం తదితరులు ఉన్నారు



## శ్రీ ఆండాలు అమ్మవారికి తిరువీధి ఊరేగింపు

*భువనగిరి, జూన్ 20 ప్రభాతవార్త.*





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం శ్రీ ఆండాల్ అమ్మవారికి మొక్కు భక్తులచే తిరువీధి ఊరేగింపు, ఊంజలి సేవ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ స్వామి వారి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. డోలు సన్నాయి వాయిద్యాలతో అమ్మవారిని కొలుస్తూ ఉండగా అర్చక స్వాములు వేదమంత్రాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.శుక్రవారం వివిధ కైంకార్యాల ద్వారా యాదగిరిగుట్ట దేవస్థానానికి శ్రీస్వామి వారి ఆదాయము 17,13,328 రూపాయలు వచ్చినట్లు,శ్రీ స్వామి వారికి 720మంది భక్తులు తలనీలాలు సమర్పించారని అధికారులు తెలిపారు.

## వైభవంగా సుదర్శన హోమములు, సామూహిక వ్రతాలు







*మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం 16 రోజుల పండుగను సుదర్శన హోమములు, సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కలశస్నపన, పంచసూక్తాలతో అభిషేకములు, అష్ట దిక్పాలకుల పూజలు, నవగ్రహ ఆరాధనలు, పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పములు, బొడ్రాయి వద్ద జలాభిషేకములు, దైవనామ స్మరణ భజన లు, గుడి సే వలు, విశేష అర ్చనలు, పూజలు, పలు సాం స్కృతిక కార్య క్రమాలు అంగం ్గ వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంక పాక సుబ్రహ్మణ్యశర్మ, బొర్రా వా సు దేవాచార్యులు, వెంకట గోపి ాలాచారు ్యలు, తిరునగరు శ్రీనివాస ాచార్యు లు, కేశవాచ ార్య లు, న ర్సింహాచా ర్యుల ు, రొంపిచర్ల కృష్ణమాచార్యులు, గ ంటూరు పవనాచార్యులు, గాయం గోపిరెడ్డి, పత్తిపా టి నాగిరెడ్డి, భూదాటి వెంకట రెడ్డి, పొ నగండ్ల వీరారెడ్డి, పేరం వెంకటప్పా రెడ్డి, పొనగండ్ల మహేంద్ దరెడ్డి, పులిగండ్ల నాగేశ్వరరావు, పత్తిపాటి శ్రీనివా సరెడ్డితోపాటు కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు, బొడ్రాయి ప్రతిష్ట కమిటి సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా
## ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*అనంతగిరి జూన్ 20 ప్రభాత వార్త:*

రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఆయా నియోజకవర్గాల్లోని రైతులకు సాగునీరు అందించటానికి కోట్ల రూపాయలతో పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ఇచ్చేందుకు మొత్తం కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందని ఎందుకు మండల ప్రజలంతా రుణపడి ఉంటారని ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగా కొండయ్య,మండల ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు గుర్రం వెంకటరెడ్డి, గౌరవ సభ్యులు బాపూజీ రెడ్డి,అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాగి నరేష్,కత్రం నాగేందర్ రెడ్డి,కంటూ వేణు,గద్దె రామారావు,కిరణ్ రెడ్డి,వీరబాబు, రాఘవరెడ్డి,నెల్లూరి వెంకటప్పయ్య,మాగి కనకయ్య,హనుమంతు వెంకటయ్య, మట్టపల్లి శ్రీనివాస్,గాదె వెంకన్న,కత్రం జ్ఞానేందర్ రెడ్డి,కరిసే రాజు,కరిసే రవి,దండమూడి రవి తదితరులు పాల్గొన్నారు..

## నియోజకవర్గంలో రైతు భరోసా నిధులు జమ

### - ఏడిఏ రమావత్ రవినాయక్

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రైతు భరోసా పథకం కింద 7 మండలాల్లోని 76 వేల 703 మంది రైతులకు రూ.76 కోట్ల 14 లక్షల 25 వేల 812లు రైతుల ఖాతాలో జమ అయినట్లు వ్యవసాయశాఖ ఏడిఏ రమావత్ రవినాయక్ శు క్రవారం తెలిపారు. నియోజకవర్గంలోని చింతలపాలెంలో 12 గ్రామాలలో 8,492 మం ది రైతులకు రూ.9 కోట్ల 3 లక్షల 71 వేల 434లు, మేళ్లచెరువు మండలంలోని 4 గ్రామాలలోని 9,628 మంది రైతులకు రూ.9 కోట్ల 63 లక్షల 39వేల 791 లు రైతు భరోసా నిధులు ఖాతాలో జమ చేశామన్నారు. అలాగే గరిడేపల్లి మండలంలోని 11 గ్రామాలలోని 17,402 మంది రైతులకు రూ.17 కోట్ల 51 లక్షల 1 వేయి 15లు, అలాగే మఠంపల్లి మండలంలోని 10 గ్రామాలలో 11,125 మంది రైతులకు రూ.10 కోట్ల 71 లక్షల 750లు రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు. అలాగే నేరేడుచర్ల మండలంలోని 13 గ్రామాలకు చెందిన 10,958 మంది రైతులకు రూ.10 కోట్ల 64 లక్షల 9వేల 66లు, పాలకీడు మండలంలో 20 గ్రామాలలో 8,580 మంది రైతులకు రూ.8 కోట్ల 76 లక్షల 59 వేల 426లతోపాటు హుజూర్‌నగర్ మండలం 7 గ్రామాలలో 10,518 మంది రైతులకు రూ.9కోట్ల 84 లక్షల 54 వేల 330లు రైతు భరోసా నిధులు పూర్తిగా జమ అయినట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తుంది రైతులు ఉపయోగించుకోవాలి

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త.*

సబ్సిడీలను ఉపయోగించుకొని రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి అధిక లాభాలను గడించాలని ఉద్యానవన శాఖ అధికారి కే కవిత, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు లు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని నక్కలగూడెం గ్రామంలో రైతు వాకిటి యుగేందర్ రెడ్డి తోటలో శుక్రవారం రైతులందరితో కలిసి ఆయిల్ పామ్ పంట పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కవిత, నాగరాజు లు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట అవశ్యకత, వాటి లాభాలు, గవర్నమెంట్ నుండి వచ్చే సబ్సిడీలు, తోటల యాజమాన్య పద్ధతులు ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం, కొమ్మల కత్తిరింపులు అంతర పంటలు, అంతరకృషి చర్యలు, పుష్పాలను తొలగించడం, అబలేషన్ ప్రాక్టీసెస్ గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు.యాజమాన్య పద్ధతులను క్రమానుసారంగా పాటిస్తే నాణ్యమైన, అత్యధిక పంట దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేయడం జరుగుతుందని, పంట వేసిన 4వ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ లో పంట చేతికి అంది వస్తుందని, ఈ పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా పెసర, పత్తి, మిర్చి, బొప్పాయి, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకుని రైతు ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుండి 2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ఈ పంటను సాగు చేయడం ఎంతో లాభదాయకం. ఈ పంట సాగులో చీడపీడల సమస్య, కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదు. దళారీ వ్యవస్థ కూడా ఉండదు. ఎకరాకు 57 మొక్కల చొప్పున రాయితీపై 20 రూపాయలకే రైతుకు అందజేయడం జరుగును. డ్రిప్పు పైపులకు కూడా రాయితీలు అందించబడును. ఎస్సి ఎస్టిలకు 100శాతం, బీసీలకు 90శాతం, ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయబడును. తోట నిర్వహణ, యాజమాన్య ఖర్చుల కొరకు, అంతర పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి రూ. 4,200 లు చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కవిత, నాగరాజు లు తెలిపారు.కార్యక్రమంలో డీసీవో ప్రవీణ్, పీఎంఒ శ్రీరామ్, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత

### మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్



కనగల్ మండలం జూన్ 20, ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం కనగల్లు గ్రామంలోని 90 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయగా ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాఫీలను శుక్రవారం మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. సమస్యల పరిష్కారం కోరుతూ రైతుల తరపున అధికారులకు దరఖాస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు..పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.